
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 19, నవంబర్ 2024 | 16 పేజీలు



## సబర్మతిని నవామి గంగ చేసినట్టుగా మూసీని చేస్తే తప్పా




5లో...

2లో...

**వరల్డ్ బ్యాంక్ వడ్డీ లేకుండా అప్పిస్తానంటే అడ్డం పడతారా**

**420 మోసాలు చెయ్యలే.. ఆరు గ్యారెంటీలిచ్చినం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

మోత్కూరు నవంబర్ 18 ప్రభాతవార్త : మూసీని బాగు చేద్దామంటే డోజర్ల కింద పడుకుని అడ్డుకుంటామని బీఆర్ఎస్, బీజేపీ వాళ్లు ఒకర్ని మించి ఒకరు పోటీ పడుతున్నారని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగమేఘాల మీద ఒకరోజు..

# ఆర్వో నీరు ఆరోగ్యం బేజారు

**- గాలికి వదిలేస్తున్న నిబంధనలు - గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు**

**- సాగునీటిలో గణనీయంగా పడిపోతున్న లవణాలు**



2 లో..

భువనగిరి, ప్రభాతవార్త: సురక్షితమైన త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని పైకి ప్రగల్బాలు పలుకుతూ నిబంధనలను ఆర్వో ప్లాంట్‌ల నిర్వహకులు తుంగలో తొక్కుతున్నారు. నిజానికి పారిశ్రామిక రసాయనాలు, భారీ లోహాలు, పురుగుమందులు, ద్రావకాలు వంటి కలుషితలలో ఆర్వో సాంకేతికత సాగునీటి నుంచి తొలగిస్తుంది. కానీ ఇదే సందర్భంలో ఆర్వో ఫిల్టర్‌లు ఉపయోగించడంతో శరీరానికి అవసరమైన ఖనిజాలు పూర్తిగా తగ్గిపోతున్నాయి. ఇలాంటి నీరు త్రాగడం వల్ల అనారోగ్యం పాలు అవుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నా గ్రామాల్లో మాత్రం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పుట్టగొడుగుల్లా ఆర్వో ప్లాంట్‌లు పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఏ గ్రామంలో చూసినా రెండు, మూడు ఆర్వో ప్లాంట్‌లు దర్జాగా నిర్వహిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆర్వో ప్లాంట్‌ల నిర్వహణపై అవగాహన లేని కొంతమంది ఆర్వో నిర్వహణ బాధ్యతలను వేలంపాటలో దక్కించుకుని రుచి కోసం నీటిలోని లవణాలను పూర్తిగా తొలగిస్తుండడంతో ప్రజలు తరుచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు.



2 లో..

## నిబంధనలు పాటించని

# ప్రైవేట్ వెంచర్

**- హైవే రహదారిపై కుర్మేడు వద్ద ఒక ప్రవేట్ వెంచర్ నిర్వాహకం**

**- డిటిసిపి వెంచర్‌లో షటర్ ప్లాట్ల విక్రయాలు**


**- అధికారుల అండదండలతో జోరుగా ప్లాట్ల వ్యాపారం**

**- వెంచర్లలో కనబడని వసతులు, అమాయక ప్రజలను మభ్యపెడుతున్న రుస్టిక్‌వాలే**

చింతపల్లి,18నవంబర్,ప్రభాతవార్త: చింతపల్లి మండలం హైద్రాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉండటంతో ఇక్కడ పాట్ల వ్యాపారం ఆరు కాయలు, మూడు పవ్వులు అన్నట్లుగా మండలంలోని ప్రశాంతపురి తండా వద్ద హైవే రహదారికి ఆనుకొని ఉన్న రుస్టిక్ వాలే వెంచర్ నిర్వాహకులు నిబంధనలకు నీళ్లు వదిలారు.

## అమలుకు నోచని

# పశు బీమా



2 లో..

**ఆరేళ్లుగా ముందుకు సాగని బీమా**

**ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్న పశువులు**

**అమలు చేయాలంటున్న రైతులు**

ప్రభాతవార్త, సూర్యాపేట: పశు సంతతిని పెంచాలని ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతుంది. పశువుల సంఖ్య తగ్గితే మానవాళికి ఇబ్బందులు కలుగుతాయని ఈ నేపథ్యంలో పశువుల సంఖ్యను పెంచాలని పాలకులు చెబుతున్నారు. పశువులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తూ మందులను ఉచితంగా అందజేస్తూ రోగాల బారి నుంచి పశువులను కాపాడుతున్నారు. పాలు, పెరుగు, నెయ్యితదితర మానవులకు ఉపయోగపడే పదార్థాలు అందజేస్తున్నాయి పశువులు. ఈ క్రమంలో వాటిని సంరక్షించుకునేందుకు ఒకవైపు ప్రభుత్వము, మరోవైపు పశువుల యజమానులు ఎంతగానో కృషి చేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా పశువులు ఎంతగా ఉపయోగపడుతున్నాయో అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే గడ్డిని సైతం పశువుల కోసం పశువుల యజమానులు భద్రపరుస్తున్నారు.

# సబర్మతిని నవామి గంగ చేసినట్టుగా మూసీని చేస్తే తప్పా

మొదటి పేజి తరువాయి...

మూసీ నిద్ర అని దోమలు కరవకుండా ఏసీ, సాక్సులు వేసుకుని పడుకున్నాడని, అవి లేకుండా పడుకుంటే కదా దోమలు కరుస్తాయా లేదా అన్నది తెలిసేది అని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ సబర్మతిని నవామి గంగగా మార్చారు...ఇతర దేశాల్లో మెయిన్ టౌన్ల నుంచి పోయే నదుల్లో డ్రైనేజీ కలిస్తే బాగు చేసుకుంటున్నరు... ఇక్కడ కూడా మూసీనదిని క్లీన్ చేస్తామంటే ఎందుకు అడ్డుపడుతున్నారో తెలియడం లేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ పేరు పోకూడదనే మూసీ నిద్ర అంటూ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. యాదాద్రి డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి తండ్రి చనిపోగా పరామర్శకు వెళుతున్న మంత్రి వెంకట్ రెడ్డి సోమవారం మోత్కూరులో ఆగి విలేకరులతో మాట్లాడారు. కష్టమంతా మా నల్లగొండకే వచ్చిందని, ఇండస్ట్రీలు వదిలిపెట్టిందంతా మాకే వస్తుందని, కింద ఫ్లోరైడ్, పైన డ్రైనేజీతో చస్తున్నామని, గత్యంతరం లేక వ్యవసాయానికి ఆ నీళ్లే వాడుకుంటున్నామన్నారు. సబర్మతి నదిలో ఒకప్పుడు నేను పోయి చూసిప్పుడు గంగా నీళ్ల మూసీ నీళ్లలానే ఉండేవని, ఎంపీగా గత సంవత్సరం వెళ్లి చూస్తే నీళ్లు ఎంతో బాగున్నాయని, బాటిల్ లో పట్టుకుని తాగితే తియ్యగా ఉన్నాయని చెప్పారు. ప్రధాని మోడీ శవాలు కొట్టుకొస్తున్న సబర్మతి నదిని బాగు చేసిండని, కాలుష్యంతో నిండిపోయిన మూసీని సబర్మతి లా బాగు చేద్దామంటే...కిషన్ రెడ్డికి గుజరాత్ బాగుండాలి తప్ప హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ ప్రజలు బాగుండొద్దా..రోగాలతో సావాల్నా అని ప్రశ్నించారు. ప్రజలంతా బాగుండాలనే మేం మూసీని బాగు చేస్తామంటున్నామని, వరల్డ్ బ్యాంక్ లోన్ తెచ్చి అయినా బాగు చేస్తామని, వడ్డీ లేకుండా వరల్డ్ బ్యాంక్ లోన్ ఇస్తామంటే కూడా అడ్డు పడ్తరం టఅని తెలిపారు. కేసీఆర్ మమ్మల్నీ 420 మోసాలు చేశామని అంటున్నారని, మేం ప్రజలకు ఆరు గ్యారెంటీలిచ్చినమని, కేసీఆర్ లా లక్ష మోసాలు చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు చెప్పనివి కూడా చేస్తామని చెప్పామని, చెప్పనిది ఏంటంటే మూసీ ప్రాజెక్ట్ అన్నారు. ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్, రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, ఇందిరమ్మ ఇళ్ల కోసం వారం, పది రోజుల్లో జీవో వస్తుందన్నారు. రూ.2 లక్షల




రుణమాఫీలో కొంత మంది రైతులు మిగిలిపోయారని, ఆరు గ్యారెంటీలు ఒకేసారి అమలు చేద్దామంటే కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పు పెట్టి పోయాడని వెంకటరెడ్డి ఆరోపించారు . కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పైసా పైసా కూడబెట్టి ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాలు ఈ ప్రాంతానికి రావడానికి ఎస్ఎల్బీసీ, గంధమల్ల, బునాదిగాని కాల్వ, బస్వాపూర్ ప్రాజెక్టులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు .తుంగతుర్తి నియోజకవర్గంలో రోడ్లన్నింటిని బాగు చేయిస్తామని, ఇక్కడ అప్పటి ఎమ్మెల్యే, మంత్రి ఇసుక అమ్ముకున్నరని, ఇసుక దోపిడీతో పాడు చేసిన రోడ్లను నేనే బాగు చేయిస్తున్నానన్నారు. నేను ఎంపీగా ఉన్నప్పుడే రూ.2 వేల కోట్లతో గౌరెల్లి నుంచి భద్రాచలం నేషనల్ హైవేను మంజూరు చేయించానని చెప్పారు. తాగునీటి పనుల కోసం రూ.210 కోట్లు కూడా మంజూరు చేశామని, రాజన్నగూడెం రోడ్డు వారం రోజుల్లో పూర్తవుతుందని, బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి కూడా త్వరలోనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఇచ్చిన గవర్నమెంటే ఉందని, ఇంకా నాలుగేండ్లు కాదు..మరో ఐదేండ్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ లీడర్లు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మున్సిపల్ చైర్మన్ గుర్రం కవితలక్ష్మీ నర్సింహారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, గుండగోని రామచంద్రు ఆయన వెంట ఉన్నారు.

# ఆర్వో నీరు ఆరోగ్యం బేజారు






మొదటి పేజి తరువాయి...

ఈ నీరు త్రాగడం వల్ల మందులు పనిచేయకపోవడమే కాకుండా రోగాలు తగ్గడం లేదు. ఇదిలా ఉండగా ఆర్వో ప్లాంట్ల నుంచి తీసిన నీటిని త్రాగిన వెంటనే మళ్ళీ మళ్ళీ దాహం వేస్తుంది. ఇలా ఎందుకు జరుగుతుందో తెలియడం లేదు. పదేండ్లకే థైరాయిడ్, కీళ్ల నొప్పులతో పాటు యుక్త వయస్సులోనే ఎముకలు గుళ్ళబారిపోతున్నాయి. 20 యేండ్లకే కిడ్నీలో రాళ్ళు పాతికేళ్ళకే క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు చిన్నవయస్సులోనే ఎదుర్కోవాల్సిన దుస్థితి గ్రామంలో నెలకొంది. దీనికంతటికి ప్రధాన కారణం టీటీఎస్, పీహెచ్‌లో లవణాల శాతం గణనీయంగా తగ్గిపోవడమేనని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. శుద్ధమైన సాగునీటిలో పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్ (పీహెచ్) స్థాయి 6.5 శాతం నుంచి 8.5 శాతం వరకు ఉండాలి. పీహెచ్ స్థాయి 6.5 శాతం కంటే తక్కువ ఉంటే ఆ నీటిలో యాసిడ్స్ ఉన్నట్లు లెక్క. ఫుడ్ అండ్ డ్రగ్గ్ అడ్మినిస్ట్రేషన్ నిబంధనల ప్రకారం నీటిలో కరిగిన ఘన పదార్థాలు (టీడీఎస్) గరిష్టంగా 250 పీపీఎం, డబ్ల్యూహెచ్‌వో, ప్రమాణాల ప్రకారం 300ల పీపీఎంలు ఉండాలి. కనీష్టంగా 100 పీపీఎంలు అయినా ఉండాలి. కానీ ఆర్వో ప్లాంట్‌లలో నీటి పీహెచ్ నాలుగు శాతం తక్కువ. పీడీఎస్ 20 నుంచి 30 పీపీఎం వరకు మాత్రం ఉంటుంది. అంటే ఎలాంటి మినరల్స్ లేని నీటిని ప్రజలు ఆరోగ్య కరమైన నీరుగా త్రాగుతున్నారు. తక్కువ పీహెచ్, టీడీఎస్ ఉన్న నీరును తాగేందుకు రుచిగా ఉన్న శరీరానికి ఏ విధంగా మేలు చేయకపోయినా ఆర్వో నీటిని తాగేందుకే అమాయక ప్రజలు బారులు తీరుతున్నారు. ఇదిలా ఉండగా ... బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ సూచించిన నిబంధనల మేరకు త్రాగునీటికి 47 రకాల పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. వారానికి ఒకసారి, మూడు నెలలకు ఒకసారి నీటి పరీక్షలు వాటర్ ప్లాంట్ నిర్వహకులు చేయించాల్సి ఉంది. ఈ నిబంధనలను ఆర్వో ప్లాంట్‌ల నిర్వహకులు గాలికి వదిలేస్తుండడంతో బంగారు భవిష్యత్తును అనధికాలంలోనే కోల్పోవాల్సిన దుస్థితి నెలకొన్నా సంబంధిత అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్వో ప్లాంట్‌లపై కొరడా జలిపించాల్సిన దాఖలాలు లేవు. ఇదిలా ఉండగా ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలనే బృహత్కర లక్ష్యంతో మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో గ్రామంలోని ప్రజలకు శుద్ధి చేసిన భగీరథ నీళ్ళు తాగేందుకు సరైన పర్యవేక్షణ చేయడం లేదన్న విమర్శలు లేకపోలేదు. గ్రామాల్లో ఒక మనిషికి 100 లీటర్లు, పట్టణాల్లో 135 లీటర్లు అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆలేరు, ఆత్మకూరు(ఎం), బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, మోటకొండూరు, గుండాల, భువనగిరి, బీ.బీ.నగర్, పోచంపల్లి, వలిగొండ, మండలాల పరిధిలోని 568 ఆవాసాలకు గణ్‌పూర్‌గుట్ట రిజర్వాయర్ నుంచి గోదావరి నదీ జలాలు చౌటుప్పల్, నారాయణపురం, పోచంపల్లి, వలిగొండ మండలాల పరిధిలోని 146 ఆవాసాలకు ఏకేబీఆర్ నుంచి కిష్టా నీటిని రామన్నపేట, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లోని 76 ఆవాసాలకు పానగళ్ళు రిజర్వాయర్ నుంచి శుద్ధి చేసిన మంచినీటిని అందించాలనే మహోన్నత లక్ష్యంతో పథకానికి శ్రీకారం చుట్టిన నేటికి గ్రామాల్లోని పల్లె ప్రజానీకం ఆర్వో ప్లాంట్‌ల నీటికే మొగ్గు చూపడం పట్ల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోట్లాది రూపాయల వ్యయంతో శ్రీకారం చుట్టిన మిషన్ భగీరథ నీళ్ళను ప్రజల తాగేందుకు గ్రామాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి అందుకు అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఆర్వో ప్లాంట్‌ల నీటిని తాగడం వల్ల ఎదురయ్యే అనార్థాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏ మేరకు చైతన్యం కల్పిస్తారో వేచి చూడాల్సిందే.


## సబర్మతిని నవామి గంగ చేసినట్టుగా

# మూసీని చేస్తే తప్పా

మొదటి పేజి తరువాయి...

మూసీ నిద్ర అని దోమలు కరవకుండా ఏసీ, సాక్సులు వేసుకుని పడుకున్నాడని, అవి లేకుండా పడుకుంటే కదా దోమలు కరుస్తాయా లేదా అన్నది తెలిసేది అని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ సబర్మతిని నవామి గంగగా మార్చారు...ఇతర దేశాల్లో మెయిన్ టౌన్ల నుంచి పోయే నదుల్లో డ్రైనేజీ కలిస్తే బాగు చేసుకుంటున్నరు... ఇక్కడ కూడా మూసీనదిని క్లీన్ చేస్తామంటే ఎందుకు అడ్డుపడుతున్నారో తెలియడం లేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ పేరు పోకూడదనే మూసీ నిద్ర అంటూ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. యాదాద్రి డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి తండ్రి చనిపోగా పరామర్శకు వెళుతున్న మంత్రి వెంకట్ రెడ్డి సోమవారం మోత్కూరులో ఆగి విలేకరులతో మాట్లాడారు. కష్టమంతా మా నల్లగొండకే వచ్చిందని, ఇండస్ట్రీలు వదిలిపెట్టిందంతా మాకే వస్తుందని, కింద ఫ్లోరైడ్, పైన డ్రైనేజీతో చస్తున్నామని, గత్యంతరం లేక వ్యవసాయానికి ఆ నీళ్లే వాడుకుంటున్నామన్నారు. సబర్మతి నదిలో ఒకప్పుడు నేను పోయి చూసిప్పుడు గంగా నీళ్ల మూసీ నీళ్లలానే ఉండేవని, ఎంపీగా గత సంవత్సరం వెళ్లి చూస్తే నీళ్లు ఎంతో బాగున్నాయని, బాటిల్ లో పట్టుకుని తాగితే తియ్యగా ఉన్నాయని చెప్పారు. ప్రధాని మోడీ శవాలు కొట్టుకొస్తున్న సబర్మతి నదిని బాగు చేసిండని, కాలుష్యంతో నిండిపోయిన మూసీని సబర్మతి లా బాగు చేద్దామంటే...కిషన్ రెడ్డికి గుజరాత్ బాగుండాలి తప్ప హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ ప్రజలు బాగుండొద్దా..రోగాలతో సావాల్నా అని ప్రశ్నించారు. ప్రజలంతా బాగుండాలనే మేం మూసీని బాగు చేస్తామంటున్నామని, వరల్డ్ బ్యాంక్ లోన్ తెచ్చి అయినా బాగు చేస్తామని, వడ్డీ లేకుండా వరల్డ్ బ్యాంక్ లోన్ ఇస్తామంటే కూడా అడ్డు పడ్తరం టఅని తెలిపారు. కేసీఆర్ మమ్మల్నీ 420 మోసాలు చేశామని అంటున్నారని, మేం ప్రజలకు ఆరు గ్యారెంటీలిచ్చినమని, కేసీఆర్ లా లక్ష మోసాలు చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు చెప్పనివి కూడా చేస్తామని చెప్పామని, చెప్పనిది ఏంటంటే మూసీ ప్రాజెక్ట్ అన్నారు. ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్, రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, ఇందిరమ్మ ఇళ్ల కోసం వారం, పది రోజుల్లో జీవో వస్తుందన్నారు. రూ.2 లక్షల రుణమాఫీలో కొంత మంది రైతులు మిగిలిపోయారని, ఆరు గ్యారెంటీలు ఒకేసారి అమలు చేద్దామంటే కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పు పెట్టి పోయాడని వెంకటరెడ్డి ఆరోపించారు . కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పైసా పైసా కూడబెట్టి ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాలు ఈ ప్రాంతానికి రావడానికి ఎస్ఎల్బీసీ, గంధమల్ల, బునాదిగాని కాల్వ, బస్వాపూర్ ప్రాజెక్టులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు .తుంగతుర్తి నియోజకవర్గంలో రోడ్లన్నింటిని బాగు చేయిస్తామని, ఇక్కడ అప్పటి ఎమ్మెల్యే, మంత్రి ఇసుక అమ్ముకున్నరని, ఇసుక దోపిడీతో పాడు చేసిన రోడ్లను నేనే బాగు చేయిస్తున్నానన్నారు. నేను ఎంపీగా ఉన్నప్పుడే రూ.2 వేల కోట్లతో గౌరెల్లి నుంచి భద్రాచలం నేషనల్ హైవేను మంజూరు చేయించానని చెప్పారు. తాగునీటి పనుల కోసం రూ.210 కోట్లు కూడా మంజూరు చేశామని, రాజన్నగూడెం రోడ్డు వారం రోజుల్లో పూర్తవుతుందని, బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి కూడా త్వరలోనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఇచ్చిన గవర్నమెంటే ఉందని, ఇంకా నాలుగేండ్లు కాదు..మరో ఐదేండ్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ లీడర్లు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మున్సిపల్ చైర్మన్ గుర్రం కవితలక్ష్మీ నర్సింహారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, గుండగోని రామచంద్రు ఆయన వెంట ఉన్నారు.


# నిబంధనలు పాటించని ప్రైవేట్ వెంచర్

మొదటి పేజి తరువాయి...

అధికారుల అండదండలతో డిటిసిపి వెంచర్‌లో షట్టర్ ప్లాట్లను జోరుగా విక్రయిస్తున్నారు.ప్రశాంతపూరితండా గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 130-131-132లలో 10.5 ఎకరాలలో ఏర్పాటు చేసిన ప్లాట్లను హైద్రాబాద్‌కు చెందిన ఆమోద ఇన్ఫ్రాడెవలపర్స్ వారు అమాయక ప్రజలను మోసగిస్తూ డిటిసిపి వెంచర్‌లలో షటర్ ప్లాట్లను జోరుగా విక్రయిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిటిసిపి వెంచర్లలో కేవలం గజాలలో మాత్రమే ప్లాట్లను విక్రయించాల్సి ఉండగా, గ్రామపంచాయతీ, డిటిసిపి అధికారుల అడదండలతో షట్టర్ ప్లాట్లను కూడా అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచర్‌లలో 10 శాతం భూమిని ప్రజా అవసరాల నిమిత్తం కేటాయించాల్సి ఉండగా,వెంచర్ చివరిభాగంలో నిబంధనలకు విరుద్ధంగా 10 శాతం భూమిని కేటాయించారని పలువురు ఆరోపిస్తున్నారు.హైద్రాబాద్ రహదారిపై భూముల ధరలకు రెక్కలు రావడంతో ఇదే అదనుగా భావించిన రియల్టర్‌లు ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వెంచర్లను ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్లో డ్రైనేజీకి సంబందించి భూమి కేటాయించాల్సి ఉండగా,నిర్వాహకులు 33 ఫీట్ల రోడ్డులోనే డ్రైనేజి నిర్మించారు. భారీ వాహనాలు ఈ రోడ్డులో ప్రయాణిస్తే ప్రమాదం చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు.ఇదిలా ఉండగా,డిటిసిపి అనుమతుల మేరకు కాకుండా రియల్టర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వెంచరును ఏర్పాటు చేశారని పలువురు పేర్కొంటున్నారు. డిటిసిపి వెంచర్లు డ్రైనేజీ,నీటి సదుపాయం,త్రాగునీటి ట్యాంకులు,క్రీడాస్థలంతోపాటు 33 ఫీట్ల ఇంటర్నల్ రోడ్లు,42 ఫీట్ల ప్రధాన రోడ్డు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఈ వెంచర్‌లో ఎక్కడ కూడా నిబంధనలు కనబడటంలేదు.ఇదిలా ఉండగా బడా రియల్టర్‌లు సన్నకారు రైతులమీద జులుం కురిపిస్తున్నారు.ఈ వెంచర్‌లో ముందు భాగంలో 131-132లలో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి 8గుంటల భూమి పట్టా ఉండగా,బెదిరింపులకు పాల్పడుతూ తన వ్యవసాయ భూమిని కబ్జా చేశారని వాపోయాడు.ఇలా అధికారుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వెంచర్ నిర్వాహకులపై సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గంజాయి సీజ్ చేసిన జిల్లా పోలీసులు

**11 లక్షల విలువగల 3 కార్లు, 9 సెల్ ఫోన్స్ సీజ్**
**7 గురు నింధితుల రిమాండ్.**
**జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్**



**సూర్యాపేట నవంబర్ 18 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నందు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేసులో దొరికిన నిందితులు పోలీసులకు ఎలాంటి అనుమానం రాకుండా ఉండాలని ఖరీదైన కార్లను ఉపయోగిస్తూ కారు వెనక భాగంలో ఉన్న బంపర్ డూమ్ మధ్యలో ఒక ప్రత్యేకమైన జాలి ఏర్పాటు చేసి ఆ జాలిలో గంజాయి ప్యాకెట్లను ఉంచి బంపర్ డూమ్ ను యధావిధిగా పెట్టి రవాణా చేస్తున్నారు. కోదాడ కేసులో దొరికిన నిందితుడు ఖరీదైన కార్లను ఉపయోగిస్తూ కారును వెనక సీటు కింది భాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇనప పెట్టెలో గంజాయి ప్యాకెట్లు ఉంచి రవాణా చేస్తున్నట్లు . టూ టౌన్ ఎస్సై గోపీకృష్ణ తన పోలీసు సిబ్బందితో కలిసి నేషనల్ హైవే 65 లోని ఈనాడు ఆఫీస్ జంక్షన్ సమీపంలోని రాజీవ్ పార్క్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అదే సమయంలో పట్టణంలోకి రెండు గుర్తు తెలియని కార్లు నంబర్లు ఏపీ31సిఎఫ్6688 , ఏపీ16హెవీ9459 కార్లు అనుమానాస్పదంగా ఒకదాని వెనక ఒకటి వస్తున్నాయి, ఈ రెండు కార్లను ఆపి తనిఖీ చేస్తుండగా, ఆ కారులో ఉన్న నిందితులు పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పట్టుకుని ఎందుకు పారిపోతున్నారని అడగడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడి భయాందోళనకు గురయ్యారు. అందులో 6 గురిని అదుపులోకి తీసుకుని వారిని విచారించగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏ వన్ బచ్చెలి మోహనకృష్ణ, ఎటు కోరా అచ్యుత్ రాజు సుధాకర్, ఎ 3 షేక్ ఖాసీం, ఎ 4 హుక్కావలి విజయ్ కుమార్ విజయ్ కృష్ణ (కర్ణాటక రాష్ట్రం) మరియు ఎ 6 బొమ్మ గాని శ్రీకాంత్ గౌడ్. విచారణలో ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసిన రెండు కార్లలో 17 గంజాయి ప్యాకెట్లు ఒక కారులో 9, మరో కారులో 8 లభించాయి. 17 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, ఆరుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి 75 కిలోల గంజాయి, 8 సెల్‌ఫోన్లు, 2 కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఎ 3 ఖాసీం కు పరిచయము ఉన్న కార్ణాటక రాష్ట్రానికి చెందిన హుక్కావాయి విజయ్ కుమార్ విజయ్ కృష్ణ మరియు అతని కుమారుడు శుభం లకు కర్నాటక లోని బీదర్ ప్రాంతములో గంజాఈ అమ్ముతు ఎక్కువ డబ్బులు సంపాదిస్తుండేవారు. అలాగే కొంత గంజాయిని వారు మహారాష్ట్ర రాష్ట్రము వారికి కూడా అమ్ముతుండేవారు. వీరు అప్పుడప్పుడు ఖాసిం తోపాటుగా ఒడిస్సాకు వెళ్ళేవారు. 16 వ తేదిన షేక్ ఖాసింతో పాటుగా హుక్కావాయి విజయ్, శుభం లు, కారులకు డ్రైవరులుగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్ మరియు షేక్ మోలాలి ఉండి, అందరూ ఖాసిం యొక్క రెండు కారులలో ఒడిస్సా రాష్ట్రములోని మల్కాన్ గిరి జిల్లా చింత్రకొండ ప్రాంతముకి వెళ్ళి, అక్కడ బాచెలి మోహన్ కృష్ణ మరియు కోర అచ్యుతరాజు అనువారివద్ద ఖాసిం 72 కేజీల గంజాయిని ఒక కేజీ గంజాయి 2500/ రూపాయల చొప్పున కొనుగోలు చేసుకొని, అట్టి గంజాయి ప్యాకెట్ లని షేక్ ఖాసిం తన యొక్క రెండు కారులలో వెనుకవైపున డిక్కి క్రింద దాచిపెట్టి, సాయంత్రం సమయమున అక్కడ నుండి బయలుదేరి కర్నాటక లోని బీదర్ ప్రాంతానికి వెళ్ళుటకు వయా విజయవాడ, సూర్యాపేట, హైదరాబాద్ మీదుగా వెళ్ళుటకు గాను, వస్తు ఉండగా, సూర్యాపేట వద్దకు రాగా మేము వారిని పట్టుబడిచేసినారు. .. మహారాష్ట్ర కు చెందిన నింధితుడు 53 సంవత్సరాల మీరగానే ప్రభాకర్ రోడ్ కాంట్రాక్టర్ వద్ద సూపర్ వైజర్ గా పనిచేయిచున్న సమయములో గంజాయి త్రాగటం, మరియు చెడు వ్యసనములకు బానిస అయినాడు. వచ్చే జీతం డబ్బులు సరిపడక, విలాసాలకు సరిపోక అక్రమ మార్గములో డబ్బులు సంపాదించాలని గంజాయిని తెచ్చుకొని గంజాయి వ్యాపారం చేద్దాము అని ఆలోచించుకొని, ఒడిశా రాష్ట్రము లోని మల్కాన్ గిరి జిల్లా నందు గల చుట్టు ప్రక్కల ప్రాంతములలో గంజాయి దొరుకుతుంది అని తెలుసుకొని గత సంవత్సరం క్రితం తనకు తెలిసిన వారు వద్ద కారు తీసుకొని ఒడిశా లోని సీలేరు ఏరియా నందు ఒక సారి గంజాయి కొనుగోలు చేసికొని భద్రాచలం మీదుగా పట్టుకొని వెళ్ళి కొంత డబ్బు సంపాదించ్ఛాడు. తర్వాత ఎక్కువ మొత్తంలో గంజాయి పట్టుకొని వెళదాము అని అనుకోని తనకు తెలిసిన వారి వద్ద కారును తీసుకొని 2023 జూన్ నెలలో సీలేరు వద్ద గంజాయి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యలో రంపచోడవరం పోలీసు వారు అతనిని, తురక ప్రతాప్ కుమార్ మరియు ముప్వల శ్రీనుబాబు లను పట్టుబడి చేసి రాజమండ్రి జైల్ కు పంపగా జూన్2023 నుండి ఫిబ్రవరి 2024 వరకు జైల్ లో వున్నాడు. అక్కడ జైలులో పరిచయం అయినా ఆకాష్, ద్వారా దాదా అనే వ్యక్తి పరిచయము అయినాడు .కొన్ని రోజుల తర్వాత "దాదా" ఫోన్ చేసి తాను చెప్పిన విధంగా చేస్తే నీకు ఎక్కువ మొత్తం లో డబ్బులు ఇస్తాను అని ఆశ చూపి సోలాపూర్ రమ్మనగా తాను సోలాపూర్ వెళ్ళి అతనికి కలవగా రూ.3000/ ఖర్చులకు ఇచ్చి పని పూర్తి అయిన తర్వాత ఇంకా రూ.15,000/ ఇస్తాను అని చెప్పగా తాను ఒప్పుకోని రెండు రోజుల క్రితం రోడ్డు మీద వెళ్తున్న లారీలలో పలాసకు వెళ్ళి. దాదా చెప్పిన విధముగా పలాసలోని హైవే పక్కన అడ్రస్ వద్దకి వెళ్ళగానే దాదా ఫోన్ చేసి అక్కడ గంజాయి లోడుతో ఉన్న ఏపీ11ఏ ఎం9991 గల హోండా వైట్ కలర్ కారు ఉన్నది. ఎవరికి అనుమానం రాకుండా అట్టి కారు తీసుకొని రమ్మని, తర్వాత ఎక్కడికి రావాలో చెప్పుతాను అని చెప్పగా, అతను చెప్పిన విధంగా తేదీ. 16.11.2024 రోజు సాయంత్రము 05:00 గంటలకు కారు ను పలాస నుండి విశాఖపట్నం, విజయవాడ మీదుగా వస్తూ మార్గ మధ్యలో పోలీసుల కంట పడకుండా నెమ్మదిగా తప్పించు కుంటూ అక్కడ అక్కడ ఆపుకొని, పోలీసు వారి కదలికలను గమనించుకుంటూ వస్తుండగా మార్గమధ్యలో ఈ రోజు తేదీ. 17.11.2024 రోజున సాయంత్రము 05:30 గంటలకు కోదాడ దగ్గరలో గల చిమిర్యాల క్రాస్ రోడ్ వద్దకు వచ్చేసరికి నమ్మదగిన సమాచారంతో కోదాడ రూరల్ పోలీసువారు వాహానాల తనిఖీ చేయుచూ అదుపులోకి తీసుకొని తన వద్దఉన్న37.460 కిలోల గంజాయిని, హోండా సిటి కారును మరియు మొబైల్ ఫోన్ ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని అరెస్టు చెయ్యడం జరిగింది అన్ని .ఇట్టి గంజాయి విలువ సుమారుగా రూ. 9,25,000వరకు ఉంటుంది అన్ని.నింధితులను పట్టుకోవడంలో కేసులు దర్యాప్తు చేయడంలో భాగా పని చేసిన డీఎస్పీ లు రవి, మట్టయ్య, ఇన్స్పెక్టర్ శివ కుమార్, కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై లు శ్రీకాంత్, కోదాడ రూరల్ శ్రీ. అనిల్ రెడ్డి, సూర్యాపేట టౌన్ గోపి కృష్ణ, ఎస్సై నవీన్, , , కోదాడ రూరల్ సిబ్బందిని అభినందించి రివార్డ్స్ అందించడం జరిగినది.

## ముత్యాలమ్మ అమ్మ వారిని దర్శించుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**సాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ**

**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 18** కార్తీక మాసం సందర్భంగా నందికొండ మున్సిపాలిటి హిల్ కాలనీ డౌన్ పార్కు వద్ద ఆలయ నూతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాసం వనభోజన కార్యక్రమం సందర్భంగా నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ముత్యాలమ్మ (కాళికాదేవి) అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారం హిల్ కాలనీ ముత్యాలమ్మ అమ్మవారి నూతన కమిటీ ఆహ్వానం మేరకు దర్శించు కున్నారు, దేవాలయం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాలువాతో ఘనంగా సన్మానించారు, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఆలయం నందు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రమేష్ జి,డాక్టర్ అజ్మీరా కేశవ్,ఆలయ కమిటీ అధ్యక్షులు మంజుల జనార్ధన్,ప్రధాన కార్యదర్శి మంద రఘువీర్(బిన్నీ),కోశాధికారి సభావత్ చంద్రమోళి నాయక్,ఆలయ కమిటీ సభ్యులు,బొట్టు శ్రీను,కాటూ కృష్ణ,స్టీరింగ్ కమిటీ సభ్యులు మర్రిపూడి శ్రీనివాస్,మాయకోటి శంకర్,చెరుపల్లి శ్రీనివాస్(వాసు), నాగార్జున (బ్రో),చెవుల ఎల్లయ్య యాదవ్,వెంకటేశ్వర్లు గౌడ్,మంజుల, సత్యనారాయణ,పి.యోహాను,పూజారులు మోహన్ గౌడ్,నారాయణ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*



విద్యుత్ షాక్ తో పాడి గేద మృతి చెందిన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఘం టారావు క్యాంపుకు చెందిన మూడవత్ బాలు పాడి గేదె మేత కొరకు పొలములోకెళ్ళగా ప్రమాదవశాత్తు బంజర్ కేబుల్ కాలుకు తగిలి విద్యుత్ షాక్ గురై అక్కడి క్కడే మృతి చెందినట్లు తెలిపారు. సుమారు 80 వేల రూపాయల విలువకుల పాడి గేదే మృతి చెందడంతో ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు

### ఉరి వేసుకుని యువతి మృతి

*భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త:*

యువకుడి వేధింపులు భరించలేక యువతి మృతి చెందిన సంఘటన సోమవారం భువనగిరి పట్టణంలో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భువనగిరి పట్టణం విద్యానగర్ కు చెందిన హాసిని (19) డిగ్రీ రెండవ సంవత్సరం చదువుకుంటుంది. కాగా చిన్ననాటి క్లాస్ మెంట్ అయిన వలిగొండ మండలం టేకుల సోమవారం గ్రామానికి చెందిన నిఖిల్ గత కొన్ని రోజులుగా చరవాణిలో స్నాప్ చాట్, వాట్సాప్ లలో అసభ్యకరమైన పదజాలాలతో ఫోన్లో వేధించడం ద్వారా వేధింపులు భరించలేక హాసిని ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీస్ స్టేషన్లో బాధితురాలు తండ్రి సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కుమారస్వామి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## మాల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

*హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 18:*



హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ గోలి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలో సింహ గర్జన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తు కాలంలో మాలలకు విద్యపరంగా, ఉద్యోగాలపరంగా, రాజకీయపరంగా, వెనకబడిపోయే అవకాశాలు ఎక్కువ ఉన్నందున. మన హక్కుల కోసం ఎస్సీ వర్గీకరణను, 29 బివీ ను వ్యతిరేకిస్తు పెద్ద ఎత్తున హైదరాబాద్ మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు నామ లింగయ్య, రెడ్డి మల్ల సురేష్ , మండలి చెన్నయ్య, జిల్లా కో చైర్మన్లు రేఖల సైదులు, తెలగమల్ల యాదగిరి ,సురేష్ , చెన్నయ్య, గోపాల్ , వాసు, కోటయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ గ్రామాన ఎర్రజెండా రెపరెపలాడాలి

*డిండి, నవంబర్ 18, ప్రభాతవార్త*

వచ్చే స్థానిక ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సిద్ధంగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ చెరుకుపల్లి గ్రామశాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా డిసెంబర్ 26న గ్రామ గ్రామాన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించాలని, పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి ఒక్క కామ్రేడ్ పాల్గొని విజయ వంతం చేయాలని, పార్టీ సభ్యత్వం పునరుద్ధరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ మైనోద్దీన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, ఏ ఐ టియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి నూతనగంటి హనుమంతు, సహాయ కార్యదర్శి జాజాల రాములు పాల్గొన్నారు.

## ధాన్యం విక్రయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

*కోదాడ నవంబర్ 18 ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించే రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయాధికారిణి రజిని పేర్కొన్నారు మండల పరిధి లోని రెడ్లకుంట, దొరకుంట, నల్లబండగుడ్నే, బాలాజీనగర్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆమె సందర్శించి రైతులకు తగిన సూచనలు, ఇవ్వడం జరిగినది. తేమ శాతం 17 తో పాటు, తాలు, చెత్త, రాళ్ళు, లేకుండా శుభ్రం చేసి మద్దతు ధర పొందాలని ఆమె తెలిపారు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటకోతలు చేయాలనీ, కోతల అనంతరం వరి కొయ్యాలను తగల బెట్టొద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మహేష్, నగేష్, సహకార సంఘం సీఈఓ కృష్ణ, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం

*కోదాడ నవంబర్ 18 ప్రభాతవార్త:*



స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం హుజుర్ నగర్ రోడ్డు బైపాస్ పక్కన స్వర్గీయ రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలములో గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సన్నిధానంలో అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్నదానం మహాధానం అని కులాలు, మతాలకు అతీతంగా అన్నదానం నిర్వహించడం అభినందిచదగ్గ విషయం అని ఇలాంటి కార్యక్రమలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి అని నిర్వాహకులను ప్రోత్సహించారు. నిర్వాహకులు శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ జిల్లా కోర్టు సూపరడెంట్ విజయభాస్కర్ రెడ్డి, రజిని దంపతులు అన్నదాన కార్యక్రమానికి సహకరించినట్లుగా తెలిపారు . 400 మంది అయ్యప్ప, శివ, సర్వదిక్ష స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటసూర్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పాఠశాలకు టేబుల్స్ బహుకరణ

*చిలుకూరు, నవంబర్ 18 ప్రభాతవార్త :*

మండలంలోని బెతవోలు ప్రతిభా ఇంగ్లీషు మీడియం పాఠశాలకు 10,000 వేల రూపాయల విలువ గల ఆఫీస్ టేబుల్స్, మరియు చైర్స్ లను పాయిలి నవీన్ వర్మ పాఠశాల ప్రిన్స్ పాల్ బోళ్లసత్యనారాయణరెడ్డికి సోమవారం అందజేశారు. (పాయిలి నవీన్ ప్రతిభ పాఠశాల పూర్వ విద్యార్థి) ఆయన తండ్రి పాయిలి గురుస్వామి జ్ఞాపకార్థం నవీన్ విద్యనభ్యసించిన స్కూల్‌కు అందించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండేంట్ ఉపేందర్, ఉపాధ్యాయులు వీరభద్రం, పుష్పావతి సుహాసిని, సరిత, వెంకటరమణ తదితరులున్నారు.

## రైతులకు మద్దతు ధర ప్రభుత్వ లక్ష్యం

### మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి

**హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 18:** రైతులకు మద్దతు ధర అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పిడి శేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తుందని రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కళావతి, మార్కెట్ డైరెక్టర్ సజ్జల రఘుపతి రెడ్డి, గౌస్, కాంగ్రెస్ నాయకులు ఆలుగుల బ్రహ్మానంద రెడ్డి,ఆలుగుల రమణారెడ్డి, కోట నాగిరెడ్డి, కొండల్, క్రాంతి, నరేష్, ఉ డుతూరు మట్టారెడ్డి, ఏసు, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, నాగమణి, గౌతమి, జయమ్మ, సిసి చారి, మాసమ్మ, అశోకు,లాజర్, రామారావు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పంపిణీకి సిద్ధంగా శనగ విత్తనాలు

*మునగాల నవంబర్ 18 ప్రభాతవార్త*



మునగాల మండలంలో ఈ యాసంగికి సీజన్ లో రైతులకు పంపిణీ కోసం మంచి శనగ విత్తనాలు 20 క్వింటాలు అందుబాటులో ఉన్నట్లు ఏవో రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పిఎసిఎస్ గోడౌన్ లో అందుబాటులో ఉంచినట్టు చెప్పారు ఈ విత్తనాలకు ఎలాంటి సబ్సిడీ లేదన్నారు నేటి నుంచి పంపిణీ జరగనున్నట్లు చెప్పారు. 20 కిలోల బస్తాకు 1,740 రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుం దన్నారు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్ లు తీసుకొని మునగాల సహకార సంఘం కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఆయన వెంట సొసైటీ సీఈవో రాజుల .బసవయ్య పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ నవంబర్ 18: ప్రభాతవార్త:*



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ కోరారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తమ్మర, బాలాజీ నగర్ కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం, తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు తమ ధాన్యం తేమ 17 శాతం కంటే మించకుండా చూడాలన్నారు . శుద్ధమైన వరి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు 500 బోనస్ పొందాలన్నారు . దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఆమె వెంట పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, సి ఓ మంద వెంకటేశ్వర్లు, డైరెక్టర్ గోబ్రా రైతులు తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల పక్షాన పోరాడేది సిపిఐ పార్టీయే : పల్లా

**చిలుకూరు, నవంబర్ 18 ప్రభాతవార్త :** పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ పార్టీయేనని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. అమరజీవి కామ్రేడ్ కీసర గాంధీ 37 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులుకీసర వెంకటేశ్వర్లు, నాగరాజు(సిఐ) నిర్మించిన గాంధీ స్మారక హాల్ ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కీసర గాంధీ నారాయణ పూరం గ్రామ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, గ్రామంలో 150 ఎకరాలకు సిపిఐ పార్టీ నాయకత్వాన పట్టాలు ఇప్పించిన ఘనత గాంధీ కే దక్కుతుందన్నారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముందుగా కీసర గాంధీ చిత్రపటానికి పూలమాలు వేచి ఘనంగా నివాళులర్పించారు. మహిళా కోలాట భృందం ప్రదర్శన, కళాకారుల విప్లవ గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు గన్నా చంద్రవేఖర్, దొడ్డా నారాయణరావు, బెజవాడ వెంకటేశ్వర్లు, మెకల శ్రీనివాస్, దూళిపాల దనుంజయ నాయుడు, చేపూరి కొండల్, రెమిడాల రాజు, కాంపాటి వెంకటయ్య, దొడ్డా వెంకటయ్య, కందుకూరి శ్రీను తదితరులున్నారు.



## కోదాడ వార్త



## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

*నడిగూడెం, నవంబర్ 18, ప్రభాతవార్త.*



మండలంలోని నారాయణపురం, కరివిరాల, తెల్లబెల్లి, నడిగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తాసిల్దారు సరిత పరిశీ లించారు. 14 తేమ ఉంటేనే ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని రైతులకు వివరించారు. అంతకు తక్కువగా తేమ ఉంటే ఆరబెట్టుకోవాలని సూచించారు. క్వింటాకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వము ఇస్తున్నందున ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రామలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## యాసంగి నారుమళ్ళ పరిశీలన

*నడిగూడెం, నవంబర్ 18, ప్రభాతవార్త.*



మండలంలోని రామాపురం గ్రామంలో 190 సర్వే నంబర్ లో యాసంగి వరి నారుమళ్లను పోయడంతో సోమవారం కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య నారుమళ్లను పరిశీలించారు. నారుమల్లు సిద్ధం చేసేటప్పుడు పాటించాల్సి న సమగ్ర సస్యరక్షణ పద్ధతులను రైతులకు ఆయన వివరించారు. వానాకాలం వరి కోతలు పూర్తయ్యాయి. దీంతో రైతులు యాసంగి వరి సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో నార్లు పోస్తున్నారు. నారుమళ్లను పరిశీలించిన అనంతరం ఆయన రైతులకు సూచనలు ఇచ్చారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ను పొందాలని రైతులకు సూచించారు. వానాకాలం ధాన్యంలో 14 తేమ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పిచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, నవంబర్ 18, ప్రభాతవార్త.*

నేడు నడిగూడెం, సిరిపురం విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయము జరగనున్నందున వినియోగదారులు గుర్తించి సహకరించాలని ట్రాన్స్కో ఏయి కె. సైదయ్య తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ రత్నవరం ఫీడర్, 11 కెవి నడిగూడెం అగ్రికల్చర్ ఫీడర్, సిరిపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ సిరిపురం ఫీడర్ లైన్స్ కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు రత్నవరం, నడిగూడెం, నారాయణపురం గ్రామాలలో వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగుతుందన్నారు. ప్రజలు కలుగుతున్న ఇబ్బందిని గుర్తించి సహకరించాలని కోరారు.

## కార్తీక సోమవారం పూజలు

*నడిగూడెం, నవంబర్ 18, ప్రభాతవార్త*

కార్తీక మాసంలో భాగంగా సోమవారము మండలంలోని పలు దేవాలయాలలో అభిషేకాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో, రత్నవరం, శ్రీరంగాపురం, సిరిపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో అభిషేకాలు ఘనంగా జరిగాయి. వేకువజామున భక్తులు తలంటు స్థానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి అభిషేకాల్లో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. మూడవ కార్తీక సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కోరిన కోరికలు తీరాలని భగవంతుని ప్రార్థించారు. తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముసాయి.

## రేపు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

కొండమల్లేపల్లి, నవంబరు 18 (ప్రభాతవార్త):



19వ తేదీన ఉదయం 9.30గంటలకు ఎమ్మెల్యే నివాసం, మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. కావున కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి కోరారు.

## టై, బెల్ట్‌లు అందజేసిన దాత వెంకటేశ్వర్‌రావును అభినందించిన ఉపాధ్యాయ బృందం

పెద్దవూర, నవంబర్ 18 (ప్రభాతవార్త):



ప్రాథమికోన్నత పాఠశాల పోతునూరు నందు విద్యార్థులకు ఐడీ కార్డ్స్, బెల్ట్ టై ఏర్పాటు చేసిన సమావేశానికి మండల విద్యాధికారి హాజరయ్యారు. ఈ కార్యక్రమ దాత పెండ్యాల వెంకటేశ్వర్‌రావు విద్యార్థులకు ఇచ్చినందుకు మండల విద్యాశాఖ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో ప్రతి పాఠశాలలో విద్యార్థులకు బెల్ట్ ఐడీ కార్డ్ టై ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులకు తెలుపగానే మొదటగా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి స్పందించి విద్యార్థులకు ఏర్పాటు చేసినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. అదేవిధంగా విద్యార్థులకు రెగ్యులర్‌గా వేసుకునే విధంగా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పోతునూరు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రామ్మూర్తి, మేహజాబీ, లావణ్య, అంజుమ్ ఆరా పాల్గొన్నారు.

## నేడు సీఎం సభకు తరలివెళ్లనున్న స్వయం సహాయకసభ్యులు

జనగామ టౌన్, నవంబరు 18 (ప్రభాతవార్త) :

నేడు(మంగళవారం) సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడానికి జనగామ జిల్లానుంచి 4455మంది స్వయం సహాయక సభ్యులు 99బస్సులలో మంగళవారం ఉదయం 9గంటలకు హన్మకొండకు తరలివెళ్లనున్నట్లు డీఆర్‌డీవో పీడీ వసంత ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వర్యుల చేతులమీదుగా బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ, ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం ఉంటుందన్నారు. హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్‌కు సంబంధించినవి అలాగే పెంబర్తికి చెందిన బ్రాస్ వస్తువులతో ఆర్ట్స్ కాలేజీలో ఇప్పటికే స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు పీడీ తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి

రఘునాథపల్లి, నవంబరు 18 (ప్రభాతవార్త) :

నేడు వరంగల్‌లో నిర్వహించిన భారీ బహిరంగసభను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లింగాలజగదీష్ చందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రవిగౌడ్ అధ్యక్షతన వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నేడు వరంగల్‌లో జరగబోయే సీఎం రేవంత్‌రెడ్డి సభకు రఘునాథపల్లి నుంచి మూడువేల మందిని తరలించాలని, ప్రతీ ఒక్క కార్యకర్త అంకుటిత దీక్షతో పనిచేసి సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నామాల బుచ్చయ్య, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

– జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు

**కొండమల్లేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చిన్న అడిశర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. రైతులు తేమశాతం తక్కువగా ఉండేటట్లు చూసుకోవాలని, తాలు లేని వరి ధాన్యాన్ని వెంటనే సంబంధజిత మిల్లులకు లోడ్ చేసి పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం



తెచ్చిన వెంటనే తూకం వేయించి లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్ ఆఫ్ లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ కార్య క్రమంలో డీటీసీఎస్ హనుమంత్ శ్రీనివాస్ గౌడ్, సీఈవో పల్లా తిరుపతి రెడ్డి, ఏఈవో మల్లేష్ మానిటరింగ్ అధికారి శరత్ కుమార్, సెంటర్ ఇంచార్జి హరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా పోలే చంద్రశేఖర్ ఎన్నిక

కొండమల్లేపల్లి, నవంబర్ 18 (ప్రభాతవార్త):

కొండమల్లేపల్లి బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాల 2024–25 విద్యా సంవత్సరానికి నూతన పేరెంట్స్ కమిటీని పాఠశాల ప్రిన్సిపాల్ శౌరి మేడం అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు పోలే చంద్రశేఖర్, ఉపాధ్యాక్షులు కంబాలపల్లి రామకృష్ణ, జనరల్ సెక్రటరీ ధనమ్మ, ట్రెజరర్ సురేష్, జాయింట్ సెక్రటరీ సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పులిజాల ముత్యాలు, ఆర్.యాదయ్య, సీహెచ్. కృష్ణవేణి, ఎర్ర ఆంజనేయులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పోలే చంద్రశేఖర్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు ఇచ్చిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థి పేరెంట్స్‌కు కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవితో నా బాధ్యత మరింతగా పెరిగిందని పాఠశాల మౌలిక వసతుల విషయంలో విద్యార్థుల బాగోగుల



విషయంలో అన్ని రకాలుగా కమిటీ సభ్యులతో కలిసి పాఠశాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలియపర్చారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలోని లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల, పటేల్‌గూడెం, నవాబుపేట, దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు, సింగరాజుపల్లి, దేవరుప్పుల, కొత్తవాడ గ్రామ పంచాయతీలలో ఐకేపీ పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సోమవారం సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీచేసి ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి ఇప్పటివరకు వచ్చి



ధాన్యం వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే తూకం జరిపించాలని, ధాన్యం బస్తాల లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు సరైన విధంగా ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా రైతుల ఖాతాల్లోకి సకాలంలో కొనుగోలు నగదు జమవుతుందని తెలిపారు. పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట డీటీ సీఎస్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యను విమర్శించే నైతిక హక్కు శ్రీహరికి లేదు..

రఘునాథపల్లి, నవంబరు 18 (ప్రభాతవార్త) :

మాజీ ఎమ్మెల్యే డాక్టర్‌రాజయ్యను విమర్శించే స్థాయి నైతికహక్కు కడియం శ్రీహరికి లేదని బీఆర్ఎస్ యువజన నాయకుడు ఎర్ర దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ కడియం శ్రీహరి విమర్శించే ముందు టీఆర్ఎస్‌పార్టీలో కార్యకర్తల కష్టం మీద ఎమ్మెల్యేగా గెలిచి కన్నతల్లి లాంటి కార్యకర్తలను పార్టీని మోసం చేసిన చరిత్ర కడియం శ్రీహరి అని దుయ్యబట్టారు. ఘన్‌పూర్ ప్రజలందరికి తెలుసునని మీరు మీ కార్యక్రమాలే రాజయ్యపైన వచ్చిన ఆరోపణలను గుర్తు చేసుకోవాలన్నారు. ఏ పార్టీలో ఉన్నా గ్రూప్ రాజకీయాలే ఉంటాయి. టీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు అదే ఇప్పుడు కూడా పాత కాంగ్రెస్ నాయకులను ఎలా ఇబ్బంది పెడుతున్నావో రఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీనామాతో తెలుస్తుందన్నారు. మీరు ఎప్పుడు కూడా రాజయ్యమీద పోటీచేసి గెలవలేదని, దమ్ముంటే ఒకసారి రాజయ్యమీద పోటీచేసి గెలిచి మాట్లాడాలని, రాజయ్యను విమర్శిస్తే ఊరుకోమన్నారు.

## రేవంత్‌రెడ్డి గిరిజనులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

పాలకుర్తి, నవంబరు 18 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలో కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామ గిరిజన రైతులకు మద్దతు తెలుపుతూ పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని చౌరస్తాలో కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామ గిరిజన రైతులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ పాలకుర్తిలో భారీ ఎత్తున నిరసన తెలిపారు. మాజీ టీఎస్ జీసీసీ చర్మన్ ధరావత్ గాంధీనాయక్, ఒయు జేఏసీ వైస్‌చైర్మన్ రాజేష్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్‌కుమార్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జ్యోతినాయక్, మాజీ ఎంపీపీ కొడకండ్ల ధరావత్ యాకూబ్‌నాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బానోతు మహేందర్‌నాయక్, యువజన నాయకులు లకావత్ నాగరాజు, లకావత్ వెంకట్, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

...జెరిపోతుల ధనుంజయగౌడ్

**చండూరు,18నవంబర్,ప్రభాతవార్త:** రైతులు పండించిన ప్రతి గింజను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు.సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధాన్యం అమ్ముకునేందుకు వచ్చిన రైతులను తేమశాతం పేరుతో రోజులుతరబడి కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో సాగుకోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తేమ నిమిత్తం లేకుండా ధాన్యం కొనుగోలు



చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అకాల వర్షాలకు ధాన్యం తడుస్తుందేమోనని రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, గ్రామ రైతులు బి.నరసింహ, కె.రామలింగం,గంట గణపతి, బోయపల్లి శివలింగం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ(ఎం) నిరంతర పోరాటం

...మండల కార్యదర్శిగా వుండుగుంట్ల రాములు

..జిల్లా కమిటీ సభ్యులు బండ శ్రీశైలం,కంబాలపల్లి ఆనంద్



**చింతపల్లి,18నవంబర్,ప్రభాతవార్త:** అనగారిన వర్గాల హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మండల పరిధిలోని కురంపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన మండల మహాసభలకు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం,జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్‌లు హాజరై మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరీ విముక్తికోసం నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకుని అణగారిన వర్గాల కోసం సిపిఐ(ఎం) నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని ,వారి హక్కులకోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రజలందరికీ న్యాయం జరగాలని ,త్యాగాలు చేసి అమరులైన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు ఆకర్షితులై చిన్ననాటినుండి పోరాటాలలో పాల్గొంటున్నామని తెలిపారు.అనంతరం మండల కార్యదర్శిగా వుండుగుంట్ల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ మండలంలోని పేద ప్రజల సమస్యల పరిష్కారంకోసం తనవంతుగా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.సంక్షేమ ఫథకాలు ప్రజలందరికీ అందడంకోసం ప్రజలందరితో కలిసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు.ఎన్నికలప్పుడు ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడంలేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పోలె యాదయ్య,ఎండి సర్దార్,ఆరెకంటి పెద్దయ్య,కడారి బాలయ్య, పోలోజు బ్రహ్మం,చలిచీమల కోటేష్,చిరసవాద శీను,బచ్చవోని వెంకటయ్య, కడారి కృష్ణయ్య,దండేకర్ ఈశ్వర్ జి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమం

పలువురు ప్రముఖులను సాలువాతో సన్మానించిన

ఆలయ కమిటీ సభ్యులు

**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 18** నందికొండ మున్సిపాలిటీలో హిల్ కాలనీ డౌన్ పార్కు వద్ద శ్రీ ముత్యాలమ్మ(కాళికాదేవి) అమ్మవారి దర్శించుకున్నారు నల్గొండ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, సోమవారం దేవాలయం నూతన కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముత్యాలమ్మ అమ్మవారిని,లింగారెడ్డి దర్శించుకున్నారు,వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాలువాతో ఘనంగా సన్మానించారు,వారితో పాటు అనుముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్ములపల్లి చంద్రశేఖర్ రెడ్డి,పదవ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు,9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,ఐదవ వార్డు కౌన్సిలర్ రమేష్ ఒకటవ వార్డు కౌన్సిలర్ మంగత నాయక్, విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్,అడ్వకేట్ వినోద్,బీసీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రాజు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు పార్టీ సీనియర్ నాయకులు ఉంగరాల శ్రీను తదితరులు ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు,వారికి ఆలయ కమిటీ సభ్యులు సాలువాతో ఘనంగా సన్మానించారు,అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,పరిసర




ప్రాంతాల నుంచి స్వామి మాల ధారణ ధరించిన స్వాములు అమ్మవారిని దర్శించుకున్నారు,స్వామి నామస్మరణతో ఆలయంలో మారుమోగింది అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు ఈ సందర్భంగా కర్నాటి లింగారెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో దేవాలయాలని దర్శించుకోవాలని అన్నారు,అమ్మవారి రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మంజుల జనార్దన్,ప్రధాన కార్యదర్శి మందరఘువీర్ (బిన్నీ), కోశాధికారి సభావత్ చంద్రమౌళి నాయక్,ఆలయ కమిటీ సభ్యులు,బొట్టు శ్రీను,కాటూ కృష్ణ,స్టీరింగ్ కమిటీ సభ్యులు మర్రిపూడి శ్రీనివాస్,మాయకోటి శంకర్, చెరుపల్లి శ్రీనివాస్(వాసు),నాగార్జున (బ్రో),చెవుల ఎల్లయ్య యాదవ్, వెంకటేశ్వర్లు గౌడ్, మంజుల, సత్యనారాయణ, పి.యోహాను,పూజారులు మోహన్ గౌడ్,స్వతంత్ర బాబు నారాయణ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఎం మండల మహాసభ

కట్టంగూర్, నవంబర్ 16, ప్రభాతవార్త

ఈనెల 19న మంగళవారం మండల పరిధిలోని ఇస్మాయిల్ పెల్లిలో సిపిఎం మండల 8వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు తెలిపారు. ఆదివారం ఇస్మాయిల్ పెల్లి గ్రామంలో మండల మహాసభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎంపిక చేయబడిన రెండు వందల మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల నుండి చేసిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ మహాసభలకు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాద సైదులు, పెంజర్ల కృష్ణ, జాల ఆంజనేయులు, చిలుకూరి సైదులు, యనమల ప్రవీణ్ , గోపిరెడ్డి సందీప్ రెడ్డి , మాద శ్రీను , బొడ్డుపల్లి నరసింహ పాల్గొన్నారు.

మునుగోడు



వార్త

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నాంపల్లి,18నవంబర్,ప్రభాతవార్త:



నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది.శ్యామల నాగసేనారెడ్డి సహకారంతో త్రివేణి సంగమం సోషల్ వర్క్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా బాలల సంక్షేమ సమితి మెంబర్ ఈద భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ మానవాళి జీవితానికి కళ్లు ఎంత ముఖ్యమో మానవ జీవితానికి చదువు అంతే ముఖ్యమని, చదువుతప్ప మరో మార్గంలేదన్నారు.విద్య మనిషిని ప్రపంచానికి పరిచయం చేయడంతోపాటు మన జీవితాలకు తరగని ఆస్థిగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఈద శేఖర్,పాఠశాలసిబ్బందిశ్రీనివాసులు,రవికుమార్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ జిల్లా 6వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**నాంపల్లి,18నవంబర్,ప్రభాతవార్త:** నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్‌సి,ఉన్నత పాఠశాల, సబ్ ట్రెజరీ కార్యాలయం ఆవరణలో సోమవారం టిఎస్ యుటి ఎఫ్ 6వ జిల్లా మహాసభల పోస్టర్‌ను ఎంఈవో మల్లిఖార్జునరావు ,స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్‌కుమార్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు జింకల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 24వ తారీఖున నార్కెట్‌పల్లిలో జరుగనున్న 6వ జిల్లా మహాసభలను అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉప కోశాధికారిని కలిసి ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జింకల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లెటి వెంకటయ్య, కొండమీది కృష్ణవేణి,కోశాధికారి రాసమల్ల శ్రవణ్‌కుమార్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ యాదయ్య, దీవంత, సంపత్, ఎన్.లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## దాతల సాయం అభినందనీయం

**నిడమనూరు నవంబర్18 ప్రభాత వార్త** ఫౌండేషన్ చైర్మన్ పి బాలకృష్ణ నిరుపేదలకు నిమిత్తం దాతలు సహాయం చేయడం అభినందనీయమని అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణఅన్నారు. సోమవారం నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో 67 మంది దాతల నుంచి దాతల నుంచి సేకరించిన62026/ రూపాయలను కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న బూడిద శ్రీను కు మరియు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో గ్రామాల్లో అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా అందరిని చైతన్య పరుస్తూ పేదవారికి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయ పడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ఉచిత ట్యూషన్ ఫీజు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు బందారు రామయ్య రాయపాటి శ్రీను, సైదయ్య మధు కుమార్ బొంగురాల శ్రీను చిన్న సత్యనారాయణ, బుర్రయ్య, వెంకన్న బండి శ్రీనుకృష్ణ,వెంకటేశ్వర్లు గోపాలరావు, రాజు, బూడిద రవి తదితరులు ఉన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే వేముల

*చిట్యాల, నవంబర్ 18, ప్రభాతవార్త*



ఇటీవల అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బెల్లపు ప్రవీణ్ మృతి చెందారు. ప్రవీణ్ కూతురు కాలేజీ ఫీజు నిమిత్తం 30000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం పంపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పొకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్నమల్లయ్య యాదవ్, కనకదుర్గ దేవాలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, దేశపాక రాజేష్, చెర్కుపల్లి శ్రీశైలం, బొబ్బల రామ్ రెడ్డి, గంటా శ్రీనివాస్ రెడ్డి, కుక్కల దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

## టి ఏస్ యు టి ఏఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి


*చిట్యాల, నవంబర్ 18, ప్రభాతవార్త*



టి ఏస్ యు టి ఎఫ్ జిల్లా మహసభాలను విజయవంతం చేయాలని సంఘం మండల బాధ్యులు పిలుపునిచ్చారు. సోమవారం మహాసభల గోడ పత్రికలను విడుదల చేసారు. మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి, కుకుడాల గోవర్ధన్ లకు ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తం గా 33 మండల శాఖల నుంచి రెండు పట్టణ శాఖల నుంచి కార్యకర్తలు హాజరు కానున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొప్పని యాదయ్య, ఏషమల్ల నాగయ్య, దాసరి శ్రీరాములు, రంగా రామ లింగయ్య, సత్యపాల్, సతీష్, చంద్రశేఖర్, జానకి సాధిక్ తదితరులు ఉన్నారు.

## మండలంలో విద్య, వైద్య ,మౌలిక సదుపాయాలకు పూర్తి కృషి - ఎమ్మెల్యే వేముల

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**



**నార్కట్‌పల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో కూడా విద్య వైద్య మరియు అన్ని విధాలా మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తి కృషి చేస్తానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి క్యాక్రమాలకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.మసీదు వద్ద రూ.4 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు , కమరస్థాన్ వద్ద రూ.5 లక్షల వ్యయంతో ప్రమాణీ గోడ నిర్మాణ పనులకు, అదే విధంగా రాజీ ప్యాక్టరీ వద్ద ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో రూ.17 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాలలో కూడా మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తానని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తమందించి... స్నేహబంధం చాటి

*చిట్యాల రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :*



మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి తరంలో శోకసంద్రంలో ఉన్న తమ బాల్య మిత్రుడి కుటుంబానికి ఆపన్న హస్తం అందించి స్నేహబంధం చాటారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన తెల్సూరి శ్రీను ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆగ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 04లో అతనితో కలిసి చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులందరూ మిత్రుడి ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని అందరూ కలిసి సేకరించిన రూ. 1.13లక్షల నగదును మృతుడి కుమార్తె నవ్య పేరిట నల్గొండ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ చేసిన పత్రాన్ని మృతుడి భార్య, కుటుంబ సభ్యులకు మిత్రబృందం సోమవారం అందజేసి భరోసా కల్పించారు. చిన్ననాటి నుండి తమతో కలిసి చదివిన శ్రీను అకాల మరణం బాధాకరమన్నారు. మిత్రుడి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలిమినేడులో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి

*చిట్యాల రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :*



రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించేందుకుగాను హైదరాబాద్ విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారి వెంట ప్రభుత్వం ట్రామాకేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ ట్రామాకేర్ సెంటర్ ను చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామపరిధిలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఆగ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు దేశబోయిన నర్సింహ్మా సోమవారం నల్లగొండలోని కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డేలో జిల్లా అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. వెలిమినేడు గ్రామంలో జాతీయ రహదారి పక్కనే ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని దాని ప్రక్కనే ఆసుపత్రి కోసం గతంలో కేటాయించిన స్థలం కూడా ఉందని ఆస్థలంలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేస్తే ప్రమాద బాధితులతో పాటు ప్రజలకు ఎంతో ఉపయోకరంగా ఉంటుందని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ డ్రైవ్

**నార్కట్‌పల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త** మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నేడు ఉదయం ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించ నున్నట్లు డైరెక్టర్ వై.ప్రశాంతి తెలిపారు.మంగళవారం యునివర్సిటీలోని సెమినార్ హాల్ ఆర్ట్స్ బ్లాక్ నందు నిర్వాణ్ హైద్రాబాద్ వారి సహకారంతో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.అన్ని గ్రూపులకు సంబంధించి 10, ఇంటర్, ఏదైనా పిజి, బిటెక్ మరియు ఎంటెక్ పాస్ అయిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవచ్చుని, ఐటి, నాన్ ఐటి, ఫార్మా, బ్యాంకింగ్ వంటి వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని పూర్తి వివరాలకు తనను చరవాణి సంఖ్య 9010203857 పై సంప్రతించాలి కోరారు.




## నివాళులర్పించిన నకిరేకల్ శాసనసభ్యులు సభ్యులు వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 18*



బచ్చుపల్లి రవీందర్ రావు గారి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంనకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామం స్థానిక కాంగ్రెస్ నేత తీబిలీఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు గారికి ఆత్మీయ బంధువు రవీందర్ రావు గారు అకాల మరణంచెందగ వారి పార్థీవదేహానికి నివాళ్ళు అర్పించిన గౌరవ ఎమ్మెల్యే గారు. వారితోపాటుగ శితిదిళీ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు గారు,డైరెక్టర్ గొర్దేటి సైదులు యాదవ్ గారు,పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం గారు మరియు మండలం గ్రామ పార్టీ నాయకులు నివాళ్ళు అర్పించారు.

## నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్


*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 18*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు నందు శ్రీశిళి పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు అయిన కన్నయ్య గారి సతీమణి అనారోగ్యంతో మృతిచెందారు. కావున మున్సిపల్ చైర్మన్ రజితశ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బుసిగంపల నాగలక్ష్మి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గద్దం లక్ష్మీ నరసింహ స్వామి, కౌన్సిలర్లు చౌగోని రాములమ్మ సైదులు, యాసారపు లక్ష్మివెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది

## పలువురిని ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

*నకిరేకల్ ప్రభాత వార్త నవంబర్ 18*



ఈరోజు గోరింకలపల్లి గ్రామానికి చెందిన బోర్ వెల్ వ్యాపారి ముచ్చపోతుల జానయ్య యాదవ్ గారి కుమారుడైన డాక్టర్ రామలింగేశ్వర వరప్రసాద్ యాదవ్ గారి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన, దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు

*కొండమల్లేపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త ;*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చిన్న అడిశర్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. రైతులు తేమశాతం తక్కువగా ఉండేటట్లు చూసుకోవాలని, తాలు లేని వరి ధాన్యాన్ని తీసుకురావాలని, తేమశాతం వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు లోడ్ చేసి పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మోలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి



లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, సిఈఒ పల్లా తిరుపతి రెడ్డి, ఏఈఒ మల్లేష్, మానిటరింగ్ అధికారి శరత్ కుమార్, సెంటర్ ఇంచార్జ్ హరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళా పథకాలను ఇంటింటికి వివరించాలి



*కట్టంగూర్, నవంబర్ 18, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం మహిళల కొరకు అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను గురించి మహిళా సంఘాల సభ్యులు ఇంటింటికి వివరించాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు తాటిపాముల చైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నవంబర్ 14 నుండి డిసెంబర్ 9 వరకు తెలంగాణ సంబరాలలో భాగంగా ఇందిరం మహిళ విజయోత్సవాలు నిర్వహించబడునన్నారు. దీనిలో భాగంగా ఈరోజు కట్టంగూరు మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో ప్రత్యేక మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గత డిసెంబర్ 9 నుండి నేటి వరకు మహిళలకు అందించిన పథకాలు లోన్ బీమా, ప్రమాద బీమా, సున్నా వడ్డీ రుణాలు, ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో పాడి గేదెలు, పెరటి కోళ్ల పంపిణీ, అమ్మ ఆదర్శ పాఠశాల, కూలింగ్ ఫార్మ్ స్టిచ్చింగ్ కార్యక్రమాలను చర్చించి ప్రతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు వరకు తీసుకెళ్లాలని తీర్మానించినట్లు చైతన్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కస్పరాజు సైదులు, ఏపీఓ రామ్మోహన్, సీసీలు కారింగు శంకర్, వెంకన్న, మల్లీశ్వరి, అకౌంటెంట్ చిత్తలూరి ఇందిరా, ఆపరేటర్ శాంతి, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త*



ఇటీవలి రోడుడ ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన వస్కుల నర్సింహ్మా పేదరికం మరియు చికిత్స విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం గ్రామ నాయకులతో తన వంతు ఆర్థిక సహాయంగా రూ.50 వేలు పంపించారు. సోమవారం స్థానిక నాయకులు ఆయనను కలిసి డబ్బును అందించారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ దాసరి రాజు, మాజి సర్పంచ్‌లు బింగి కొండయ్య, స్వామి, యాదయ్య, మాజి ప్రజాప్రతినిధులు లచ్చి రెడ్డి, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, నల్ల నర్సి రెడ్డి, శ్రీశైలం ఐలయ్య, లింగయ్య, మహేష్, నరసింహ, కాశయ్య, శ్రీహరి, మహేష్ తదితరులు ఉన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 18: అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన కీ.శే. బిక్షపతి వెంకటమ్మ కుమారుడు శివ సాదన వివాహ రిసెప్షన్ వేడుకలో నాగార్జునసాగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూ వరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మాలే ధర్మా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బూర్గు వెంకటేశం, కృపాకర్ రెడ్డి, నడ్డి నాగయ్య, చెరుకుపల్లి శేఖర్, కొటయ్య, నకిరేకంటి వెంకన్న, పగడాల నరేందర్ పాల్గొన్నారు.

## గౌడ సంఘం నేతల ఆధ్వర్యంలో ఘన స్వాగతం

*కట్టంగూర్, నవంబర్ 18, ప్రభాతవార్త*



తెలంగాణ బీసీ కమిషన్ రాజకీయ విద్య మరియు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల అభివృద్ధికి బహిరంగ విచారణకు హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా సూర్యాపేట జిల్లా నల్లగొండ జిల్లా ఉమ్మడి సమావేశానికి విచ్చేసిన బీసీ కమిషన్ మెంబర్ గౌడ సంఘాల తరఫున రంగు బాల లక్ష్మి గారికి నల్గొండ జిల్లా గౌడ సంఘాల పక్షాన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం పక్షాన స్వాగతం తెలిపిన బీసీ డెవలప్మెంట్ ఫెడరేషన్ యూత్ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ చేతి వృత్తిదారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి గుండాల మల్లేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మహిళా సీనియర్ రాష్ట్ర నాయకురాలు, నాగార్జునసాగర్ కౌన్సిలర్ నిమ్మల ఇందిరా గౌడ్ , పానుగుల అచ్చాలు గౌడ్, మాజీ జెడ్పిటిసి, కల్లుగీత కార్మిక సంఘం బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి తెలంగాణ సంబరాలు

*నిడమనూరు నవంబర్18 ప్రభాతవార్త*




నిడమనూరు మండలంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి సమ భావన సంఘాలను సభ్యులను ప్రత్యేక సమావేశం ఏపీఎం లక్ష్మీ నారాయణ నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంబరాలలో భాగంగా ఈరోజు సమావేశంలో ఇంద్ర మహిళా శక్తి ద్వారా రేపటినుండి డిసెంబర్ 9 వరకు ప్రతి గ్రామంలో సమావేశంలో ఏర్పాటు చేయడం సంఘములో లేని మహిళలను సంఘంలో చేర్చడం మరియు ప్రమాద బీమా రుణబీమా గురించి మహిళలకు అవగాహన కల్పించడం వ్యాపారం వైపు ప్రోత్సహించడం బ్యాంకు రుణాలు 100 గ్రౌండ్ చేయడం డిసెంబర్ నుండి ప్రభుత్వం ఇస్తున్న వడ్డీ లేని రుణాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని మహిళలకు బీమా వర్తిస్తుందని 10 లక్షల వరకు ప్రభుత్వం కల్పిస్తుందని, పెరటి కోళ్ల పెంపకంలో ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

**నిడమనూరు నవంబర్18 ప్రభాతవార్త** మాజీ ఎంపీపీ ఎడవెల్లి రంగసాయి రెడ్డి ప్రారంభించారు. నిడమనూరు మండలంలో ఇళ్ల కోటయ్య గూడెం, బికెపాడు, నందికొండ వారి గూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల నుండి మోసపోవద్దని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలనిఅన్నారు. గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తాదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకత సత్యం, శివ మారయ్య, అంకతి వెంకటరమణ, నరేందర్ రెడ్డి, మట్టా రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య, అంకతి కృష్ణయ్య, విజయ్ కుమార్, మీ రెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## ఖాతాదారులకు మెరుగైన సేవలు

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 18:*

హాలియా మున్సిపాలిటీలోని పోచంపల్లి బ్యాంకులో ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ కెవిఎస్ కుమార్ అన్నారు. సోమవారం బ్రాంచ్లో తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా ఖాతాదారుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మరింత మెరుగైన సేవలు కోసం ఖాతాదారుల నుండి సూచనలను ఆహ్వానించారు. అనంతరం పలువురు ఖాతాదారులు బ్యాంకు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మిట్టపల్లి వాసులు, అంజయ్య, మోహనా చారి, రవీందర్




రెడ్డి, వెంకన్న, పవన్ సైదులు, బాలు, చారి, రాములమ్మ పాల్గొన్నారు.

# అండెం కొండల్ రెడ్డి కి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*గుండాల నవంబర్ 18, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి తండ్రి అండెం కొండల్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై ఆదివారం మధ్యాహ్నం చనిపోయారు . సోమవారం ఆయన స్వగ్రామమైన గుండాల మండలం నూనె గూడెం గ్రామంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు, తుంగతుర్తి,భువనగిరి ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, మందుల సామేల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ,డిసిసిబి చైర్మన్ శ్రీనివాసరెడ్డి తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు అఖిలపక్షాల నేతలు అండెం కొండల్ రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం సంజీవరెడ్డిని పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఏపీ ఐ డి సి డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మాజీ ఎంపీపీలు ,జడ్పిటిసిలు మాజీఎంపీపిలు ద్యాప కృష్ణారెడ్డి నూనెముంతల వెంకటేశ్వర్లు, అశోక్ ,కొల్కొండ యాదగిరి ,మందడి రామకృష్ణారెడ్డి, కె.నరేందర్ గుప్తా,పిఎసిఎస్ చైర్మన్ లింగాలబిక్షం,గుండాల ,మోత్కూరు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, పైళ్లసోమిరెడ్డి ,యాస లక్ష్మారెడ్డి, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పురుగుల వెంకన్న నిమ్మనగోటి జోజి , కుమ్మరి కుంట్ల రాజరత్నం, వెల్లంకి సోమిరెడ్డి ,పచ్చిమట్ల మధార్ గౌడ్ ,అనంతరెడ్డి తండసత్తయ్య, జన్నాయి కోడె నగేష్ ,బండారి వెంకటేశం, ఉట్ల బిక్షం ,హనుమంతు గౌడ్, ఎండి. షరీఫుద్దీన్, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్ ,బబ్బురి సుధాకర్, పొన్నగాని నారాయణ ,కొర్నెనరేష్, జక్కుల రాములు ,మాదర బోయిన శ్రీనివాస్ , కప్పర కనకా రెడ్డి పోటీశెట్టి వెంకన్న, కొడపర్తి భాస్కర్, మద్దెపురం పరుష రాములు ,అన్నేపర్తి యాదగిరి, దేవనబోయినఐలయ్య, అన్నపర్తి నరసింహ, అనంతుల సోమన్న, గూడెంపు కుమార్ ,బుషిగంపల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలి

**వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన, వినతి**

*భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త:*

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు 9 నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి, మెస్ ఛార్జిలను పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ కార్యాలయంలో ఎదుట నిరసన తెలిపి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఏ. ఓ జగన్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ,..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నెలకు రూ. 10 వేలు ఇస్తానన్న హామీని అమలు చేయాలని, కార్మికులకు ప్రమాద బీమా పథకంతోపాటు వయసు పై బడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని, కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు గుర్రాల రాజమణి, అనసూర్య, సంధ్య, లక్ష్మీ, మమత, వీరాస్వామి, గౌసియా, వాణి, అండాలు, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

*గుండాల నవంబర్ 18 ప్రభాతవార్త*

మండలంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసాన్నిపురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో ఏర్పాటుచేసిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. పండితులు ఉప్పల రమేష్ శర్మ ,అనిల్ శర్మలు వేదమంత్రాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆర్యవైశ్యులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి పవిత్రమైన శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాల ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వనభోజనాలు స్వీకరించి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బజ్జూరి నాగరాజు ,గట్టు సత్యనారాయణ, నగేష్ ,బుక్క కృష్ణమూర్తి , శ్యామశెట్టి శ్రీనివాస్ ,ఇమ్మడి దశరథ ,గుజ్జ దశరథ ,సతీష్, లింగమూర్తి ,లింగయ్య ,బుక్క కృష్ణ, బుక్క చంద్ర శేఖర్ ,సంతోష్, వెంకటేష్ ,యాదగిరి ,ఇమ్మడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.






# చందుపట్ల పిఎసిఎస్ కమిటీని కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ

**సమావేశం ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు**

*భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త :*

మండలం పరిధిలోని చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కమిటీని రద్దు చేస్తూ అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటరెడ్డికి బాధ్యతలు



అప్పగించిన ఆదేశాలను రద్దు చేస్తూ యధావిధిగా కమిటీని కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు మందడి లక్ష్మీనరసింహ రెడ్డి, సంఘం కార్యవర్గ సభ్యులు డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్ రెడ్డి, సుబ్బురు మహేందర్, పల్లెర్ల స్వామి, అంగడి బాలమ్మ,గంధమల్ల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య,చింతల వెంకట్ రెడ్డి,నల్ల లక్ష్మీ, భూర్గు సౌజన్య, పెద్దింటి మల్లారెడ్డి సావిత్రమ్మ, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్షలు

*భువనగిరి ,నవంబర్ 18 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు తెలిపారు. రెండో రోజు పేపర్3 పరీక్షకు 6,043 అభ్యర్థులకు గాను 3,073 అభ్యర్థులు హాజరయ్యారన్నారు. 2,970 అభ్యర్థులు గైర్హాజరయ్యారన్నారు. పేపర్3 పరీక్షకు 50.85 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. పరీ క్షసమయంలో పోలీసులు సంబంధిత అధికారులుఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించారు.

# సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా గ్యానం వాసు

*వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో జరిగిన 9వ మండల మహాసభలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా గ్యానం శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శితో పాటు 23 మంది మండల కమిటీ సభ్యులు,2 ఆహ్వానితులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్యాసం శ్రీనివాస్ మాట్లాడుతూ .. పార్టీ రాష్ట్ర కమిటీ మాపై నమ్మకంతో బాధ్యతాయుతమైన హోదాను కల్పించిందని, సాయశక్తులా పార్టీ పటిష్టతకు పాటుపడతామని అన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం దిశగా పోరాడుతానని అన్నారు. ఎర్రజెండా వైభవాన్ని గడపగడపకు చాటి చెపుతానని అన్నారు. పార్టీ పెద్దలకు మరొక సారి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు

# అక్రమ ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: ధరావత్ రాజు నాయక్

*బీబీనగర్ నవంబర్ 18 ప్రభాతవార్త:*

ఫార్మా కంపెనీల పేరుతో లంబాడీల భూములు లాక్కోడానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాన్ని అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రబాబు నాయక్ లు అన్నారు. కొడంగల్ నియోజకవర్గం, గిరిజన లంబాడిలో భూములను ఫార్మా కంపెనీల పేరుతో నిర్బంధంగా తీసుకోవడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చలో కొడంగల్ పిలుపునిచ్చిన సందర్భంగా ముందస్తు అరెస్టులపై ఆదివారం వారు మాట్లాడుతూ అర్ధరాత్రి లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులను



తీవ్రంగా ఖండించారు. ముందస్తు అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీల భూములను తీసుకోవడం ముమ్మాటికి లంబాడీల హక్కులను కాలరాయడమేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో లంబాడీలకు రక్షణ లేకుండా పోయిందని, అన్నారు లంబాడి రైతులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలకు అవుతామని అన్నారు.

# స్వయం సహాయక సంఘాల పటిష్టతకు ప్రత్యేక చర్యలు

## -ఇందిరా మహిళా శక్తి అధ్వర్యంలో ఘనంగా సంబరాలు

## -మిర్యాలగూడ ఏపిఎం కృష్ణమూర్తి

*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో పనిచేస్తున్న స్వయం సహాయక సంఘాల పటిష్టతే లక్ష్యంగాఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఏపిఎం కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం స్థానిక అయనమాట్లాడుతూ ఈనెల 14 నుండి డిసెంబర్ 9 వరకు నిర్వహించనున్న ఈ సంబరాల్లో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపైరైతువేదికలో మండల సమైఖ్య సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి విధి విధానాలను ఖరారు చేసినట్లు అయన తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 19నుండి ప్రతి గ్రామ సంఘం(సంఘబంధం) ప్రత్యేకంగా స్వయం సహాయ సంఘాల సభ్యులతో సమావేశమై సంఘాలలోని లేని అర్హులైన మహిళలనుగుర్తించి వారిని సంఘ సభ్యులుగా చేర్పడంతో పాటు,రుణభీమా, ప్రమాదభీమాపథకం, అమ్మ ఆదర్శపాఠశాల, ఏకరూప దుస్తుల తయారీ, డ్వాక్రా బజార్ఏర్పాటు, బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు, జీవనోపాదుల పెంపే లక్ష్యంగా నూతన ఎంటర్ప్రైజెస్ల ద్వారా యూనిట్ల ఎంపిక తదితర అంశాలనుచేపట్టాలని మండల సమైక్య తీర్మానంలో ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు, సిసి నాగేంద్రమ్మ, డిఎంజి రవి,అకౌంటెంట్ రాణి, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫాస్కూల్పై కఠిన చర్యలు తీసుకోవాలి

## -ఎఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి

*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*

త్రిపురారం మండలకేంద్రంలో ఉన్న అల్ఫా లిటిల్ఫవర్ స్కూల్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలనిఅఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య నల్లగొండ జిల్లా కమిటి అధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్కువినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి, వస్కుల కిరణ్లు మాట్లాడుతూ హోంవర్క్ చేయలేదని ఒకటో తరగతి విద్యార్థిని కర్రతో కొట్టి గుంజీలు తీయించిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా షూ, యూనిఫాం,హోంవర్క్ , పరీక్ష ఫీజు హాస్టల్ ఫీజుల సాకుతో అడ్డగోలు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు ఇమ్మానియేల్, ఎఐఎఫ్డిఎస్ జిల్లా నాయకులు సుజంధర్, ప్రశాంత్, రమేశ్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మండల మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశం

## -ఎంపిడివో తిరుమలస్వామి

*మాడుగులపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :*

మండలంలోని ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సోమవారం మాడుగులపల్లిలో మండల మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశంను కార్యదర్శి పఠాని సంధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆయా సంఘాలలో 18 నుండి 59 సంవత్సరాలు నిండిన వారిని 360మందిని ఆయా సంఘాలలో, కొత్త సంఘాలలో చేర్పించినట్లు తెలిపారు. మాడుగులపల్లి ఎంపిడివో తిరుమల స్వామి, ఏపీఎం భూషిపాక చంద్ర శేఖర్లు తెలంగాణ సంబురాలలో భాగంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పొదుపు, వాటా ధనం, సభ్యత్వం, పుస్తకాలపై అవగాహన కల్పిస్తూ లోన్ భీమా, ప్రమాద భీమా, పాడి గేదెలు, పెరటి కోళ్లు, ఎంటర్ ప్రైజెస్, ఆదర్శ పాఠశాల కమిటీ విద్యార్థుల యూనిఫామ్ వంటి అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, సీసీలు నాగయ్య, అసిస్టెంట్ మేనేజర్ ఉమా మహేశ్వరి, ఎంఎస్సివో,ఎంఎస్ఓబి,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



# గరిడేపల్లి లో వైభవంగా మహా పడిపూజ

*గరిడేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త*

:మండల కేంద్రమైన గరిడేపల్లి లో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ పంబా ఆరట్టు కార్యక్రమాన్ని సోమవారం అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప దేవాలయంలో దివిటోన్ పవన్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో తొమ్మిదవ మహా పడిపూజ పంబాఆరట్టు మహోత్సవాలు అంగరంగ వైభవంగా అయ్యప్ప భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, విగ్నేశ్వర పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకములు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. జ్యోతులతో గ్రామ సంకీర్తనలతో మేళతాళాలతో స్వామివారి ఊరేగింపు కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డులో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎడవెల్లి వెంకటరెడ్డి, వీరవెల్లి రమేష్ స్థానిక పూజారులు కొంపెల్లి కృష్ణశాస్త్రి, సుదర్శన్ రాజన్, తోపాటు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. నవంబర్ 17 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# కౌన్సిలర్ అధ్వర్యంలో..కోటయ్యకు ఘన సన్మానం

*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*

ట్రెజరరీ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సంపాదించిన కర్నాటి కోటయ్యను సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని శాంతి నగర్ 27వ వార్డు కౌన్సిలర్ ఉద య్భా స్కర్గౌడ్ ఘనంగా సనా ్మనించారు. పట్టణంలోని శాంతి ౕగర్లో నివాసవ ుంటున్న కోటయ్య అరేళ్ళ క్రితం సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం పొంది హైద్రా బాద్లోని మలక్పేటలో విధులు నిర్వహిస్తున్నాడు. కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూనే గ్రూప్-4 పరీక్షలు రాయగా ట్రెజరీ డిపార్ట్మెంట్లో జూనియ ర్అసిస్టెంట్గా ఉద్యోగం సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



# లగచర్ల బాధితులకు న్యాయం చేయాలి

*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సొంత నియోజకవర్గం కొండగల్లో నిర్మించతలపెట్టిన ఫార్మాసిటీ భూ సేకరణలో బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలనిసేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు డి.ప్రకాష్నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి ప్రేమ్కరణ్రెడ్డికివినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫార్మాసిటీకి తక్షణమే భూ సేకరణ నిలిపివేసి, లంబాడిలపై పెట్టినకేసులను ఎత్తివేయడంతో పాటు, లంబాడ మహిళలపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించినందున అతనిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. అయన వెంట రాందాస్, మోహన్నాయక్, శ్రీనునాయక్, దస్రునాయక్, తులసీరామ్నాయక్లున్నారు.

# ఎస్సీ వర్గీకరణ కి మా మద్దతు

## ధర్మసమాజ్ పార్టీ.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

జనాభా ప్రాతిపదికన ఎస్సీలను వర్గీకరించే ప్రక్రియలో భాగంగా ఎస్సీ ఉపకులాలకు న్యాయం జరిగేలా చేసే ఎస్సీ వర్గీకరణకే తమ సంపూ ర్ణమద్దతని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జొన్నలగడ్డ నరేష్ అన్నారు. సోమవారం స్థాని కంగా ఆయన విలేకరులతో మా ట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన కొరకు జరుగుతున్న కుల గణనతో పాటు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యా ంగప లాలు దళితులకు జనాభా ప్రాతిపదికన అందించడం రిజర్వేషన్ వర్గీకరణతోనే సాధ్యమన్నారు.



# కార్తిక సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల మహిళలు

.నూతనకల్.. నవంబర్ 18 ప్రభాతవార్త.

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని మహిళలు పవిత్ర కార్తీక సోమవారం దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాముననే మేల్కొని దేవాలయాలకు చేరుకొని పవిత్ర కార్తీక మాసం ను పురస్కరించుకొని కార్తీక దీపాలను వెలిగించారు. ప్రత్యేకించి మండల కేంద్రంలోని మహిళలు శ్రీశ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారాలకు అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, లక్ష పుష్పార్చన, గణపతి పూజ, అంగపూజ, అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వనభోజనాలను తయారుచేసి



స్వామివారాలకు నైవేద్యంగా పెట్టి అనంతరం మహిళలంతా సామూహిక వనభోజనాలు చేసినట్లు వారు తెలిపారుయాస సంతోష, సామ మంజుల, కొమురెల్లి సంగీత, యాస జ్యోతి, సామగంగమ్మ,, అయ్యప్ప మాల ధారణ స్వాములు, భక్త ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# లగిచర్ల గిరిజనుల భూములు గుంజుకోవద్దు

తుంగతుర్తి నవంబర్ 18 ప్రభాతవార్త

ఫార్మా విలేజ్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గం లోని లగచెర్ల గిరిజనుల భూములను గుంజుకోవడం తో కడుపుమంట తో తిరుగుబాటు చేసిన వారిపై విచక్షణ రహితంగా ముఖ్యమంత్రి సోదరుడి అనుచరులు ఇండ్ల మీద పడి దాడులు చేసి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఆప్రాంతం లో భూములు సేకరించాలి అనుకున్నప్పుడు అక్కడున్న రైతుల మనోభావాలు దెబ్బతినకుండా ముందే ఆలోచన చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. దాడులకు గురైన గిరిజన కుటుంబాల భూములను లాక్కోవద్దని వారిపై పెట్టిన కేసులు బే షరతుగా ఎత్తివేయాలని. జైల్లో పెట్టిన వారందరిని విడుదలచేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. ఈ ఘటనలో సంబంధం లేని మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి ని అక్రమంగా జైల్లో పెట్టడాన్ని మాజీ మంత్రి కల్వకుంట్ల తారకారామారావు ఇరికించి అరెస్ట్ చేయాలని చూసే ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో. మాజీ సర్పంచ్ లాకావత్ యాకునాయక్. బుక్యా రవి నాయక్.. కుంటపెల్లి సుధాకర్ మాజీ సర్పంచ్.. పాల్గొన్నారు

# ప్రజావాణి లో వచ్చే ప్రతి అర్జీ ని పరిష్కరించాలి

సూర్యాపేట నవంబర్ 18 ప్రభాతవార్త:

సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ఆయా శాఖలలో ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని, అదనపు కలెక్టర్ సూచించారు.ప్రజావాణి లో భూ సమస్య లపై 28 దరఖాస్తులు,డి డబ్ల్యూ ఓ 2,డి. ఆర్. డి. ఓ 6, డిపిఓ 2, డిఏఓ1, డిఎం.హెచ్. ఓ 2 ఇతర శాఖలకు సంబంధించి 27, మొత్తం 68 దరఖాస్తు లు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఇఓ అశోక్, సిపిఓ ఎల్ కిషన్, డి డబ్ల్యూ ఓ



నరసింహారావు , డిఎంహెచ్ఓ కోటాచలం, సంక్షేమ శాఖ అధికారులు శంకర్, లత,డిపిఓ నారాయణ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరింటెంట్ పద్మారావు, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# పొలాలలో గడ్డిని తగలబెట్టొద్దు ఏఓ నాగేశ్వరరావు

తిరుమలగిరి నవంబర్ 18 ప్రభాతవార్త.

తాటిపాముల గ్రామంలో వరి దుబ్బులు తగుల బెట్టడం వల్ల రైతులకు జరిగే నష్టాలు గురించి నేరుగా రైతులకు వివరంగా చెప్పారు జరిగిందని ఏవో నాగేశ్వరరావు అన్నారు కావున రైతులందరూ వరి దుబ్బులను తగుల బెట్టకుండా భూమిలో కలియు దున్నడం వలన భూసారం పెరుగుతుంది కార్బన్ శాతం కూడా పెరుగుతుంది పొలానికి మంచి ఎరువు కూడా అందుతుందని వివరించారు అంతేకాకుండా సూక్ష్మజీవులు కూడా సమృద్ధిగా పెరుగుతాయని భూసారం పెరుగుతుందని రైతులకు తెలిపారు



రైతులందరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఇదేగాక వ్యవసాయ పనులపై ఏమైనా అనుమానాలు ఉంటే నేరుగా తమను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకట్ రెడ్డి ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు

# మార్షల్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన మఠంపల్లి విద్యార్థి.

మఠంపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త:

మఠంపల్లి కి చెందిన మన్నెం కరుణాకర్ రెడ్డి కుమారుడు రిత్విక్ హైదరాబాద్ తేజ ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్లో చదువుతున్నాడు సోమవారం హైదరాబాదులోని బాలానగర్ చింతల్ వి ఎం ఎస్ హంటర్ షాటు ఖాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెకండ్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో గ్రామానికి చెందిన రిత్విక్ అండర్ 14 విభాగంలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు సోమవారం కుటుంబ సభ్యులు తెలిపారు ఫైట్ మాస్టర్ కన్నన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందుకున్నట్లు వారు తెలిపారు గ్రామానికి చెందిన రిత్విక్ గోల్డ్ మెడల్స్ సాధించటం పట్ల పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు







## వ్యాధినిరోధక టీకాల పైన అవగాహన సదసు

సూర్యాపేట నవంబర్ 18 ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో ని పి జీఎఫ్ కాలేజ్ నందు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు సూపర్వైజర్ స్టాఫ్ కు వ్యాధినిరోధక టీకాల పైన వర్క్ షాప్ (అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల నిర్వహణ ఉత్పత్తిదారుని దగ్గర నుండి వినియోగదారుని వరకు పాటించవలసిన నియమాలు జాగ్రత్తలు గోల్డ్ చైన్స్ సిస్టం వ్యాక్సిన్ యొక్క నాణ్యత కోల్పోకుండా వినియోగించు విధానం అవసరమై నటువంటి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వారిచే ముదిరించబడిన (హ్యాండ్ బుక్) ఆరోగ్య దీపికను ఆవిష్కరించి వైద్యాధికారులకు అంద చేయడం జరిగినది

## ఘనంగా కార్తీక సోమవారం పూజలుసూర్యాపేట

నవంబర్ 18 ప్రభాతవార్త:



కార్తీక మాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. కాసర బాధలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహసిల్దార్ రోడ్ లోని విశ్వ నాథ స్వామి దేవాలయం, విద్యా నగర్ చౌరస్తాలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోశాధికారి పాలవరపు రామమూర్తి సభ్యులు సోమ శ్రీశైలం దేవరశెట్టి సోమయ్య,బ్రాహ్మణ పల్లి సంతోష్ కుమార్,దేవి దత్తు , ముదిరెడ్డి లింగా రెడ్డి కక్కిరేని ఎశర్మ,బట్టారం వంశీకృష్ణ శర్మ ,ధరూరి కృష్ణమాచార్యులు, రామ్ నారాయణ పాండే, జగదీశ్వరి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

## పిల్లలమర్రి శివాలయాలకు పాదయాత్ర గా వచ్చిన భక్తుడు

సూర్యాపేట నవంబర్ 18 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన అయ్యప్ప దీక్షా స్వామి ఆదిత్య శెట్టిపా లెం నుండి పాదయాత్రగా ఆదివారం రాత్రి పిల్లలమర్రి శి వాలయాలకు వచ్చి భక్తిని చాటుకున్నారు. సోమవారం దేవా లయంలో నిర్వహించిన అభిషేకం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లాడుతూ దీక్షా కాలంలో చారిత్రక పిల్లలమర్రి శివాలయాల ప్రాశస్త్యం తెలుసుకొని పాదయాత్ర వచ్చినట్లు చెప్పారు



## కెనాల్ కాల్వను సందర్శించిన ఆలేరు ఎమ్మెల్యే

*తుర్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం మంచిరోని మామిండ్లు గ్రామ సమీపంలో కెనాల్ కాల్వను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. మంచిరోని మామిళ్ల నుండి దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాలతో పాటు దిగువ ఉన్న ప్రాంతాలకు నీరు అందించే ప్రయత్నంలో భాగంగా కాలువను సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,నాయకులు, కార్యకర్తలు ,రైతులు తదితరులు పాల్గొన్నారు






# అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

### -ఎమ్మార్వో మహేందర్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు అనుసారంగా రేషన్ బియ్యం పంపిణీ వ్యవస్థపై స్థానిక ఎమ్మార్వో మహేందర్రెడ్డి వివిధ రేషన్ దుకాణాలలో తనిఖీ చేయడం జరిగింది, ఇటీవల ప్రభాత వార్త దినపత్రికలో జోరుగా పిడిఎస్ దందా శీర్షికపై జిల్లా కలెక్టర్ స్పందించి ప్రతి ఒక్క వినియోగదారునికి రేషన్ బియ్యం సక్రమంగా చేరవేయాలని ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తలలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

*. ఆలేరు నవంబర్ 18 ప్రభాతవార్త*

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల ప్రెసిడెంట్ మాలోతు నరేష్ నాయక్ అన్నారు. సోమవారం ఎస్టి నాయకులను ముందస్తు అరెస్టు చేసి ఆలేరు పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం చలో లగచర్ల పిలుపునిచ్చిన ఎస్టి నాయకులను ముందస్తు అరెస్టులు చేశారని అన్నారు గిరిజనులపై జరుగుతున్న దాడులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం గిరిజన భూములను అక్రమంగా ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడం ఏమైనా చర్య అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేతనైతే కొత్త ప్రాజెక్టులు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ అశోక్ నాయక్, ఎస్ టి సెల్ మండలాధ్యక్షుడు మాలోతు వినోద్ నాయక్ ,గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు కేతావత్ శ్రీరామ్ నాయక్, పాల్గొన్నారు



# పేదల సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే

### -ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం
### -ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి నెలకొంది
### -సిపిఐ( ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

*వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :*

పేదల సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే అని సిపిఐ( ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ గుర్తు చేశారు. సోమవారం సీతారాం ఏచూరి ప్రాంగణంలో సిపిఐ(ఎం) పార్టీ 9వ మండల మహాసభ వంకారాములు, వీరవేని అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందాయని విమర్శించారు. నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో దేశానికి రూ. 1,10,000 కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఆకలి, దారిద్రం, పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయిం దన్నారు. ప్రజల ఆగ్రహం నిరసనలు బయటికి రావడానికి ఇంకా ఎంతో సమయం పట్టదని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజావ్యతిరేక విధానాల మూలంగా ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి నెలకొంది అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా ప్రజాపోరా టానికి వచ్చే పరిస్థితి నెలకొంది ఈ నేపథ్యంలో సిపిఐ (ఎం) ప్రజా ఉద్యమాలకు, బూర్జువా పార్టీలను నిలదీసేలా రోడ్లమీదకు వచ్చే ప్రజ ప్రజలకు ఎర్రజెండా నాయకత్వం వహించాలన్నారు. అడవుల నుంచి ఆదివాసులను దూరం చేయడానికి భద్రాచలం నియోజకవర్గం సిద్ధం చేశారు అన్నారు. పోలవరం పేరుతో విఆర్ పురం, చింతూరు, కూనవరం, భద్రాచలంలోని కొన్ని పంచాయతీలు ఆంధ్రాలో కలిపారు అన్నారు. ఉద్యమాలను ఉద్భృతం కోసం పార్టీలోకి యువకులను ఆహ్వానించి యువ రక్తం నింపాలని కార్యకర్తలకు పిలుపుని. చ్చారు.మహాసభ ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో పార్టీ జెండాను సీనియర్ నాయకులు సుందరం నరసింహారావు ఆవిష్కరించారు. అమరులైన సున్నం రాజయ్య, గుర్రం వెంకటేశ్వరరావు, సారయ్య, చిట్టెం గురు మల్లయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### - భవిష్యత్తు ఎర్రజెండాదే

### -రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ




(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు అన్నారు. భవిష్యత్తు ఎర్రజెండాదే అన్నారు. గతంలో ఎంపిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్లను, గెలుపొందామని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలుపు బాటలు నడిపించి పూర్వవైభవాన్ని తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీ నాయకులతో ప్రజా సమస్యలు పరిష్కారం కావన్నారు. కూలీ రేటు, తునికాకు బోనస్, రైతు సమస్యలపై తలుపులు చేసింది కమ్యూనిస్టులే అని గుర్తు చేశారు. ఈ మహాసభలో ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ, రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు చిట్టిబాబు, మల్లారెడ్డి, రఘుపతి, గ్యానం వాసు, కుమ్మరి శీను పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## లంబడి హక్కుల పోరాట సమితిగిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు

*నవంబర్ 18 ప్రభాతవార్త*

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ అన్నారు. సోమవారం లంబడి హక్కుల పోరాట సమితి, గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. వ్యవసాయం చేసుకొని బతికే గిరిజనుల భూముల జోలికి వస్తే వదిలిపెట్టేది లేదని అన్నారు. ఫార్మా కంపెనీ పేర్లతో అగ్రవర్ణ భూములను పక్కనపెట్టి అమాయక ప్రజల భూములను లాక్కోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డికి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్, లింగా నాయక్, శ్రీహరి నాయక్, శేఖర్, హరి మోహన్, దేవేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



## పలుగుల మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ గా కొక్కొండ సత్తయ్య గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

*తుర్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త*

వాసాల మర్రి పలుగుల మైసమ్మ దేవాలయ కమిటీ నూతన చైర్మన్గా కొక్కొండ సత్తయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోగల పలుగుల మైసమ్మ దేవాలయం ్రఆవరణలో వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు .ప్రధాన కార్యదర్శిగా కనక నాగరాజు, ఉపాధ్యక్షులుగా చిన్నూరి మహేష్, ఇటుక పల్లి భాస్కర్, కోశాధికారిగా నాగపురి రమేష్, ఉప కార్యదర్శి లుగా పోతరాజు నరసింహులు, గుంటిపల్లి సత్తయ్య, తాండ్ర రాములు, గౌరవ సలహాదారులుగా పలుగుల లింగయ్య, తోడేటి జహంగీర్, సుక్క రామ నరసయ్య, జేరిపోతుల యాదగిరి, దుబ్బాక పాండు, కలకొండ బిక్షపతి, మీడియా పబ్లికేషన్ పోగుల ఆంజనేయులు, ప్రచార కమిటీ ఎరుకల శ్రీనివాస్, మెరుగు సతీష్, దుబ్బాక భాస్కర్ గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 18, ప్రభాతవార్త**

కుటుంబ పోషణ భారమైన ఈ రోజుల్లో శస్త్ర చికిత్స చేయించుకోని ఆర్థికంగా వెనకబడిన బీద ప్రజలు ఏమి దిక్కుతోచని సమయంలో శస్త్ర చికిత్సకు అప్పుల భారమై తిని తినక డబ్బులు పెట్టి శస్త్ర చికిత్స చేయించుకొని నిరుపేదలైన వాళ్లకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారి సిఫారసు మేరకు మంజూరైన లబ్ధిదారులు డోర్నాల రామారావు 17,500, కొదుమూరి లక్ష్మి 40,000, ఎస్.కె ఆఫ్రిన్ 41,000, మొగిలిచర్ల ఉషశ్రీ 21,000, వెరసి 119,500 రూపాయలు విలువ గల చెక్కులను రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు 25 డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారని తెలియ జేస్తున్నాము. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ లబ్ధిదారులు డబ్బులను వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని హాస్పిటల్ మరియు మందులకు వాడుకోని ఆరోగ్యంగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగశెట్టి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ నగర నాయకులు యం నాగభూషణం, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజా, కందికొండ శ్రీను, గోజే వీరన్న, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీమార్కండేయస్వామి ప్రతిష్ట మహోత్సవం

మేళ్లచెరువు నవంబర్ 18 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో నూతనంగా నిర్మించిన శ్రీభద్రావతి భావరుషి సహిత శ్రీమార్కండేయస్వామి ఆలయంలో సోమవారం ప్రతిష్ట మహోత్సవ కార్యక్ర మాలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి అమ్మవార్ల వి గ్రహ ప్రతిష్టలు, ధ్వజ స్థంభ ప్రతిష్ట, పంచాయతన పూర్వక మహా చండీయాగ మహోత్స వం, గణప తి ఆరాధన, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ట, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, మహా అన్న ప్రసాద వితరణ, దైవ నామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో చాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సామినేటి రంగారావు, మామిడి కొండలు, మిట్టపోలు సాయికుమార్, మామిడి గణేష్, చిలుకూరి శివ, అవ్వారు రాజు,



యలగందుల మధు, దామెర్ల ఆంజనేయులు, చీతిరాల యలమంద, జల్లా నారాయణ, గద్దె నరేష్, పిల్లలమర్రి శ్రీనివాసరావు, మామిడి నరేష్, గుంటి ప్రసాద్, తుమ్మ శంకరయ్య, నక్క వీరస్వామి, తుమ్మ గోవిందు, ఉట్ల చంద్రశేఖర్, చిట్టిప్రోలు గోపి, మామిడి వీరలింగం, రాజేష్‌తోపాటు ఆలయ కమిటీల సభ్యులు, గ్రామ పెద్దలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్‌గవర్నర్‌గా రాచకొండ విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం

నేరేడుచర్లనవంబర్18(ప్రభాతవార్త)...

వాసవి క్లబ్ 2025 సంవత్సరానికి వి 104 ఏ జిల్లాకు గవర్నర్ గా ఎంపికైన నేరేడుచర్లకు చెందిన రాచకొండ విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు, సూర్యాపేటలో జరిగిన డిస్కాన్ కార్యక్రమంలో ప్రస్తుత గవర్నర్ రాచర్ల కమలాకర్ ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు, విజయలక్ష్మి గతంలో వనితా క్లబ్ అధ్యక్షురాలిగా, వాసవి క్లబ్ జోన్ చైర్మన్, రీజియన్ చైర్మన్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, డిస్ట్రిక్ క్యాబినెట్ కోశాధికారిగా, ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షురాలుగా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు, ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ, ఐఏసి అధికారులు సింగిరి కొండ రవీందర్, కోటగిరి రామకృష్ణ, ఎల్ వి కుమార్, వంగవీటి గురుమూర్తి ,గజ్జల రామకృష్ణ, యమ దయాకర్, మిట్టపల్లి రామన్న, తోట శ్యామ్, గుండ శ్రీదేవి, బండారు సత్యనారాయణ, రవి శశి,



బండారు వెంకటేశ్వర్లు, మర్యాల చంద్రమౌళి,అబ్బర్వర్ మానేపల్లి రామారావు లతో పాటు పలువురు అంతర్జాతీయ ,జిల్లా బాధ్యులు ఆర్ సి లు. జోన్ చైర్మన్ లు వాసవి వనిత క్లబ్బుల అధ్యక్షులు పాల్గొన్నారు, విజయలక్ష్మి గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల నేరేడుచర్ల వాసవి వనిత క్లబ్బుల సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

## డిసెంబర్ 21న జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభ జయప్రదం చేయాలి

. హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త,

నవంబర్ 18 డిసెంబర్ 21న జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ బోడా సునీల్ మాదిగ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ లు అన్నారు. సోమవారం హుజూర్ పట్టణంలోని టౌన్ హాల్ అవరణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జీ నందిగామ వినోద్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీలో ఏ బి సి డి వర్గీకరణ విషయంలో గత ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత చేసి, అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారన్నారు. అలాగే అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రంలో శీఘ్ర వర్గీకరణ చేస్తామని చెప్పారన్నారు. కానీ హామీ ఇచ్చి 3 నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడక పోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదనే నిదర్శన మని వారు అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు



మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుట్టి రేవంత్ రెడ్డి సర్కార్ పైన ధర్మ యుద్ధం చేస్తాం అన్నారు. అనంతరం హుజూర్నగర్ మండల నూతన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ల కమిటీల ను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ హుజూర్ నగర్ మండల అధ్యక్షులుగా మేరిగ మట్ట పల్లి, ఎం ఎస్ పి హుజూర్ నగర్ మండల అధ్యక్షులు గుండెపంగు బాబు మాదిగ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లీలీశి ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి కందుకూరి శ్రీను,లీలీశి నియోజకవర్గ ఇంచార్జీ బచ్చల కూరి ప్రసాద్,బాలచందర్ లీలీని జిల్లా కన్వీనర్ వందింటి నవీన్ ,లీరిని జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ, లీనిని సీనియర్ నాయకులు వీరయ్య, లీలీశి జిల్లా నాయకులు దేవ పంగు ఆరోన్, మదాసు గోపి, కనితి ప్రశాంత్, చదపంగు శ్రీకాంత్, చిలక ఏసు,తదితరులు పాల్గొన్నారు..

## గిరిజన నేతల ముందస్తు అరెస్ట్

నేరేడుచర్ల నవంబర్ 18( ప్రభాతవార్త)

కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో గిరిజన రైతులు పై జరిగిన దాడి ఘటనలో ఎస్ టి కమిషన్ సభ్యులు విచారణ కు వస్తున్న సందర్భంగా ముందస్తుగా నేరేడుచర్ల పోలీసులు బి ఆర్ఎస్ నియోజకవర్గ ఎస్ టి సెల్ అధ్యక్షుడు లవుద్యా శ్రీను నాయక్ గిరిజన నాయకుడు ఆర్ పాండు నాయక్ లను సోమవారం ముందస్తు అరెస్టు చేశారు, ప్రభుత్వము గిరిజనుల భూములను అక్రమంగా తీసుకోకుండా చర్యలు చేపట్టాలని, అరెస్ట్ చేసిన గిరిజనులను విడుదల చేయాలని కోరారు



## నేడు హుజూర్ నగర్ కు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు రాక

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,

నవంబర్18 హుజూర్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించడానికి మంగళవారం సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు వస్తున్నారని శాఖ గ్రంథాలయ అధికారి కంచర్ల శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ గ్రంథాలయానికి వచ్చే వికలాంగుల చదువరులకు ఇబ్బందులు కలగకుండా భవన నిర్మాణంలో మార్పులు చేర్పులు సూచిస్తూ జరుగుతున్న పనులు పరిశీలించేందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ తోపాటు గ్రంథాలయ అధికారులు పరిశీలనకు వస్తున్నారని తెలిపారు




## శ్రీస్వయంభు సన్నిధిన ఘనంగా కార్తీక దీపోత్సవం

మేళ్లచెరువు నవంబర్ 18 ప్రభాతవార్త



స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వము లు, దీప ప్రార్ధనలు, ఆకాశ దీపోత్ స వం, రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు,పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీస్వయంభు శంభులింగమును దర్శించుకున్న సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులనుఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌కు ఉత్తమ అవార్డులు

మేళ్లచెరువు నవంబర్ 18 ప్రభాతవార్త




స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ సున్నపురాయి గనుల నిర్వహణకు విజయవాడలో జరిగిన 39వ సున్నపురాయి గనుల జాతీయ భ ద్రతావారోత్స వా ల ముగింపు సభలో మై హోం వేపలమాదారం మైన్స్‌కు, చౌటపల్లి మైన్స్‌కు సున్నపురాయి గనుల నిర్వహణకు, ఉత్పత్తి నాణ్యతకు ఉత్తమ అవార్డులు లభించా యి. ఇట్టి అవార్డులను మైన్స్ సేఫ్టీ రాష్ట్ర అధికారులు ప్రవీణ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం పరిశ్రమలో జరిగిన ఉద్యోగుల, కార్మికుల సభలో ప్లా ంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తమ అవార్డులు లభించడం ఉద్యోగుల, కార్మికుల ప్రత్యేక కృషి అని అన్నారు. ఉద్యోగులను, కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, నరేష్‌తోపాటు అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

నేరేడుచర్ల నవంబర్18(ప్రభాతవార్త).

నేరేడుచర్ల పట్టణము మండలంలో ని ఆలయాల్లో కార్తీకమాసం మూడవ సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం లో ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మఆధ్వర్యంలో ప్రత్యేక రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు, మండలంలోని సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారి ఇటువంటి శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు మహిళలు వేకువ జామున నే పుణ్యస్నానాలు చేసి ఆలయాలకు చేరుకొని కార్తిక దీపాలు వెలిగించి దర్శించుకున్నారు, ప్రత్యేక అభిషేకాలుసామూహికసత్యనారాయణ స్వామి వ్రతాలతో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్లు రాచకొండ రామకోటేశ్వరరావు, చిత్తనూరు సత్యనారాయణ లు పర్యవేక్షించారు



## జానీ కుటుంబానికి రేగు సిద్దులు బియ్యం పంపిణీ

రాజాపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

రాజాపేట కు చెందిన మహమ్మద్ జానీ ఇటీవల అనారోగ్యం తో మరణించగా ఆ కుటుంబానికి సోమవారం రేగు సిద్దులు 50 కేజీల బియ్యం అందజేసారు . ఈ కార్యక్రమంలో మిత్రులు సంగం మధు , గొలనుకొండ బిక్షపతి, గుర్రం శ్రవణ్ , కాకల్ల భరత్ , గుంటి రాజయ్య, చిన్నం శశి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రేగు సిద్దులు ను అభినందించారు



## కార్తీకదీపాలు వెలిగించిన శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం

రాజాపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అదే సమీపంలోని ఆలయ సమీపంలోని అశ్వత్థా, మారేడు, తులసి,ఉసిరి చెట్ల కింద దీపాలు వెలిగించారు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన నీటి కొలనులో దీపాలు వెలిగించారు . ఈ కార్యక్రమంలో బీర్ల భాగ్య లక్ష్మి, బోగ లత, అమృత, ఉప్పల స్వప్న, కృష్ణ లీల, బీర్ల గాయత్రి తదితరులున్నారు. అనంతరం మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## టిడిపికి పూర్వవైభవం తీసుకరావాలి బడుగు లక్ష్మయ్య

చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలో టిడిపికి పూర్వవైభవం తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య అన్నారు. మండలంలోని మల్కాపురం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. గత టిడిపి ప్రభుత్వ హాయాంలో ఈ ప్రాంతంలో చేసిన పనులను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ టిడిపి బలోపేతం కోసం పాటుపడాలన్నారు. బుర్ర ముత్యాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో



టిడిపి మడల నాయకులు వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు యాదవ్, అశోక్, సుంకరి జంగయ్య, దేప నగేష్, ఆనంగల్ల నర్సింహా, జాంగిర్, అయోద్య, బుచ్చయ్య, నగేష్, బద్రయ్య, భిక్షపతి తదితరులున్నారు.

## డి.నాగారం, అల్లాపురం గ్రామాల్లో దివీస్ ఉచిత మెగా వైద్య శిబిరం

చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. మండలంలోని డి.నాగారం, అల్లాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివీస్ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని సుమారు 180 మందికి డా॥జయంత్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను అందించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో



పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీ తదితరులున్నారు.

## సిపిఐ వందో వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 18 ప్రభాతవార్త

నిత్యం ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తూ వంద వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో వందో వసంత వేడుకలను గ్రామ గ్రామాన ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా ఉద్యమాలపై సిపిఐ చేస్తున్న ఉద్యమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, మంచాల జంగయ్య, పల్లె మల్లారెడ్డి, సుర్వి నర్సింహా, కొప్పు సుధాకర్, కప్పల నర్సింహా, బీమనపల్లి గాలయ్య, ఈద మల్లయ్య, పందుల యాదగిరి, గుండు నర్సింహా, బద్దుల శ్రీను, కరంటోతు మోత్యా, లచ్చు, గుండు నర్సింహా తదితరులున్నారు.



## ధాన్ ఫౌండేషన్ రైతు సమాఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 18 ప్రభాతవార్త



రైతుల సంక్షేమమే లక్ష్యంగా ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని రైతు సమాఖ్య పనిచేస్తుందని రైతు మండల సమాఖ్య సభ్యులు జక్కిడి మేఘారెడ్డి, పెల్ల పుష్పారెడ్డిలు అన్నారు. నారాయణపురంలో రైతు సమాఖ్య భవన నిర్మాణ పనులను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా సమాఖ్య పనిచేస్తుందని, రైతులకు అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నిమ్మల నగేష్, జక్కిడి మధుసూదన్‌రెడ్డి, కొండూరు శంకరయ్య, కట్కూరి అంజయ్య, బోడ యాదమ్మ, రాచకొండ సాలమ్మ, ఏర్పుల శేఖర్, చిట్యాల కృష్ణారెడ్డి, రొమ్ముల గాలయ్య, సిఈఓ దేవరకొండ బాబు, సమాఖ్య సిబ్బంది తదితరులున్నారు.




## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలి

### అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 18ప్రభాతవార్త



మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ సోమవారం మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు సారధి నగర్ లో నీ రోడ్ నెంబర్ 10 లో చెత్త చదరం వేసి అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేయించాలని ఆ ప్రదేశం వారు వచ్చి అర్జీ ఇవ్వగా అట్టి ప్రదేశాన్ని పరిశీలించి శుభ్రపరిచావారా చర్యలు చేపట్టాలని సానిటరీ సూపర్వైజర్ గారిని బస్టాండ్ కమిషనర్ ని ఆదేశించడం జరిగింది రెవెన్యూ సంబంధించిన కంప్లైంట్ 2 రాగా అవి అక్కడే పరిష్కారం అయ్యేలా ఆ కంప్లైంట్స్ ఉండగా రెండు తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆరో గారికి చెప్పగా అక్కడే వాటికి పరిష్కారం చూపడం జరిగింది . టౌన్ ప్లానింగ్ కంప్లైంట్స్ రాగా వాటిని ఫీల్డ్ విజిట్ చేసి పరిష్కారం చూడాలని ఏసిపి గారికి చెప్పడం జరిగింది

## రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల పిక్నిక్

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 18, ప్రభాత వార్త:

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల విహారయాత్ర కార్తీకమాస వన సమారాధనను పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్రా వు, కొండా కృష్ణవేణి విద్యార్థుల కేరింతల నడు మ భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ఈ కార్యక్ర మములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మ కతను, మానసికోల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశ్య ంతో చెరుకూరి గార్డెన్స్లో విహారయాత్రను నిర్వహించామని, కార్తీక మాసంలో ఇలాంటివి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయ కుండా శారీరక, మానసిక ఉల్లాసం కోసం, కలిసి మెలిసి ఉండటం, ప్రకృతిని ఆరాధించటం వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యక్ష అనుభూతి కోసం రెజొనెన్స్ స్కూల్ వినూత్న కార్య క్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి చిన్నా రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందు లో భాగంగా ఉపాధ్యాయులు చిన్నారులకు వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. స్వేచ్ఛా ప్రపంచం లోకి అడుగుపెట్టిన పిల్లలు ఉత్సాహంతో కేరిం తలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కే.ఆర్,దీవకొండలతో కలిసి ఢిల్లీలో లగచర్ల బాధితుల పక్షాన ఫిర్యాదు

**పలువురు బీఆర్ఎస్ నేతలతో కలిసి వెళ్లి వెళ్లిన వద్దిరాజు రవిచంద్ర**




**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావులు పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల, ఎస్సీ, ఎస్టీ,మహిళా కమిషన్స్ కు లగచర్ల బాధితుల పక్షాన వినతిపత్రాలు సమర్పించారు. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల పరిసర గ్రామాలు, గిరిజన తండాలలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు రైతులకు ఏ మాత్రం ఇష్టం లేకున్నా కూడా ప్రభుత్వం బల వంతంగా భూములు స్వాధీనం చేసుకుం టున్నదని సోమవారం కమిషన్స్ కార్యాల యాలను సందర్శించి బాధితులతో కలిసి ఫిర్యాదు చేశారు.ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు,మాజీ ఎంపీ మాలోతు కవిత, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు మానవ హక్కుల కమిషన్ ఛైర్ పర్సన్ విజయ భారతి, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా, ఎస్టీ కమిషన్ సభ్యులు నిరుపమ్ చక్మా, మహిళా కమిషన్ అధికారులను కలిసి బాధితుల కు అన్యాయం జరుగకుండా, నష్టం వాటిల్లకుండా చూడాలని కోరారు. భూములు ఇవ్వడానికి తాము సిద్ధంగా లేకపోవ డంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆయన సోదరులు పోలీసుల చేత భయపెట్టిస్తున్నారని, మగవాళ్లను అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చేసి జైళ్లో పడేశారని, బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నామని గిరిజనులైన బాధిత మహిళా రైతులు ఆ యా జాతీయ కమిషన్స్ దృష్టికి తీసుకువచ్చారు.బీఆర్ఎస్ ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి,దామోదర్ రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,ఐపీఎస్ మాజీ అధికారి ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖుల ఆధ్వర్యాన వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు రవీందర్ కుమార్, హరిప్రియ హరిసింగ్ నాయక్, పార్టీ ప్రముఖులు తుల ఉమ, రాంచందర్ నాయక్,రూప్ సింగ్ తదితరులు ఉన్నారు.



# నేడు నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నేడు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమిషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయ సేకరణ**

**ఖమ్మం, నవంబర్ 18, ప్రభాత వార్త:**

నేడు (నవంబర్19) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణలో ఉమ్మడి ఖమ్మం (భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలకు చెందిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.బిసి వర్గాల విద్య, ఉద్యోగాలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బిసి కమీషన్ ప్రతినిధుల బృందం నేడు ఖమ్మంకు రానుందని కలెక్టర్ అన్నారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్ధనలను నేరుగా సమర్పించవచ్చని కలెక్టర్ అన్నారు. వ్రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలు మొదలగునవి ఆరు సెట్లలో వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటుగా (రూ. 20/ నాన్‌జ్యూడిషియల్ స్టాంపు పేపరుపై) నిర్దేశిత నమూనాలో తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను కమీషన్ కు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు 20 నుంచి హౌసింగ్ సొసైటీ సభ్యత్వాలు

**సొసైటీ పూర్తిస్థాయి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**ఉపాధ్యక్షులుగా మైసా పాపారావు, కార్యదర్శిగా బొల్లం శ్రీనివాస్, కోశాధికారిగా వెన్నబోయిన సాంబశివరావు**



**ఖమ్మం, నవంబర్ 18, ప్రభాతవార్త:**

ఇండ్ల స్థలాలకోసం దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ సభ్యత్వం ఇవ్వనున్నట్టు స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు కనకం సైదులు తెలిపారు. స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం సోమవారం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు మాట్లాడుతూ... జర్నలిస్టులకు నవంబర్ 20వ తేదీ నుండి సీనియార్టీ ప్రాధాన్యత క్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యత్వాన్ని ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఖమ్మం జర్నలిస్ట్ సోదరులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇంటిస్థలం కల నెరవేర్చేందుకు స్తంభాద్రి జర్నలిస్టు సొసైటీ మరో అడుగు ముందుకు వేసిందన్నారు. గత కొంత కాలంగా సొసైటీలో ఖాళీగా ఉన్న పదవులను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ సొసైటీ ఉపాధ్యక్షులుగా మైసా పాపారావు, కార్యదర్శిగా బొల్లం శ్రీనివాస్, కోశాధికారిగా వెన్నబోయిన సాంబశివరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో సొసైటీ పూర్తిస్థాయి కార్యవర్గం కొలువు తీరిందన్నారు. ఇప్పటికే స్వీకరించిన దరఖాస్తులను సీనియారిటీ ప్రాధాన్యత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు సముచితస్థానం కల్పిస్తూ తక్షణం స్క్రూటినీ ప్రక్రియను చేపట్టాలని సొసైటీ తీర్మానించిందన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన సొసైటీ సభ్యులకు అధికారుల ఆమోదముద్ర లభించిన వెంటనే ప్రభుత్వం నుంచి భూమి స్వాధీనంతో పాటు అవసరమైన డబ్బు జమా ప్రక్రియను అతిత్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి సొసైటీ డైరెక్టర్లు ఏనుగు వెంకటేశ్వరరావు, సయ్యద్ ఖదీర్, బొల్లం శ్రీనివాస్, మైసా పాపారావు, వెన్నబోయిన సాంబశివరావు, ఆలస్యం అప్పారావు, పీవీ సత్యనారాయణ, బత్తుల వాసు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయ హుండీలు, రెండు బైకులు అపహరించిన వ్యక్తికి రిమాండ్

**రఘునాథపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త**

పాపటపల్లి, చిమ్మపూడి దేవాలయాల్లో హుండీలు, రెండు బైకులు అపహరించిన వ్యక్తిని పట్టుకుని రిమాండ్ కు తరలించినట్లు రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఎండి ఉస్మాన్ షరీఫ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ పోలీసులు శ్రీ ఎన్ శ్రీనివాస రాజు తన సిబ్బందితో కలిసి రఘునాథపాలెం మండలం కోయచిలక గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి తన మోటార్ సైకిల్ పై వస్తూ వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా,అతనిని కొంత దూరంలో వెంబడించి పట్టుకున్నారని,తానవివరాలు తెలపమని అడుగగా, తన పేరు గోగుల నాగరాజు అలియాస్ నాగేశ్వరరావు తండ్రి సహదేవ 25 సంవత్సరాలు ముదిరాజ్ డ్రైవర్ పాపట పల్లి గ్రామము రఘునాథపాలెం మండలము అని తెలియపరిచి తాను పాపట పల్లి గ్రామం లోని దేవాలయం నందు గల హుండీ మరియు చిమ్మపూడి గ్రామం నందు గల ఒక దేవాలయం నందు చోరీకి ప్రయత్నించి తిరిగి వెళుతున్న క్రమంలో అదే గ్రామం నందు ఒక ఇంటి ముందు నిలబెట్టి ఉంచిన మోటార్ సైకిల్ ను చోరీకి పాల్పడినానని అదేవిధంగా ముచ్చర్ల గ్రామం కామేపల్లి మండలంలో ఒక మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడినానని నేరాన్ని ఒప్పుకున్నందున అతనిని ఆధీనంలోకి తీసుకొని అతని వద్ద నుండి రెండు మోటార్ సైకిల్ లను స్వాధీన పరుచుకుని రిమాండ్ నిమిత్తం గౌరవ మూడవ అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఖమ్మం వారి ముందు హాజరు పరిచి ఖమ్మం జైలుకు పంపించినట్లు సిఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

# హార్వెస్ట్ విద్యార్థుల వనవిహారం

**ఖమ్మం విద్యా విభాగం,నవంబర్ 18, ప్రభాతవార్త**



హార్వెస్ట్ పాఠశాల ప్రైమరీ విద్యార్థినీ, విద్యార్థుల ను నగర సమీపంలో ఎంతో సువిశాలమైన కొదుమూరు మామిడితోటకు తీసుకువెళ్లడం జరిగింది. సుమారు 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ వన విహారయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ రకాల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు మ్యాజిక్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల బయట ప్రకృతి ఒడిలో స్వేచ్ఛగా ఆడుకునే విధంగా చక్కటి ఏర్పాట్లు చేసి వారిని కొదుమూరు మామిడితోటకు తీసుకు వెళ్ళామని, ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడ వారికి వివిధ రకాలైనటువంటి ఆటపాటలతో కూడిన అంశాలకు నేర్పిస్తూ, పాఠశాల అంటే భయాన్ని పోగొట్టి స్నేహభావాన్ని పెంపొందిస్తూదన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరంలాగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా ఈ వనవిహార కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందనారు. ఈ వనవిహార కార్యక్రమంలో ప్రైమరీ హెచ్.ఎం. మానస , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పి.యి.టీ లు పాల్గొన్నారు.

# వాకిలి ఊడుస్తుండగా చైను దొంగతనం

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 18 ప్రభాతవార్త**

ఇంటిముందు వాకిలి ఊడుస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఓ మహిళ మెడలో ఉన్న బంగారపు చైను తెంచుకొని పరారయ్యాడు.సంఘటనపై పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేసిందిఖాన పురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బల్లేపల్లి లో నివాసం ఉంటున్న వడ్డెబోయిన మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్ల మంత్రిని కదిలించిన గుంతల దారిరోడ్ల సమస్య

## మంత్రి దృష్టి తీసుకుపోయిన స్థానిక నేతలుతక్షణమే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## సాయంత్రం లోగా నిధులు మంజూరు చేస్తానని హామీమంత్రి ప్రకటన పట్ల హర్షాతికేతనాలు

*గుండాల నవంబర్ 18 ప్రభాతవార్త*

ఆయన సాక్షాత్తు రోడ్డు భవనాల శాఖ మంత్రి ..ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి గుండాల మండలంలో పర్యటించారు . కంకర తేలి గుంతల మాయమైన రోడ్డుపై వచ్చిన మంత్రి స్వయంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల కష్టాలను చూసి చలిచిపోయారు. సోమవారం వార్త దినపత్రికలో రాళ్లు తేలిన రహదారులు.. నోళ్లు తెరిచిన గుంతలు అనే శీర్షికతో మండలంలోని గతుకుల రోడ్ల కష్టాలను కళ్ళకు కట్టినట్లు వెలుగులోకి తేవడంతో స్థానిక నేతలు మండలంలోని రోడ్ల పరిస్థితిని రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి స్థానిక నేతలు వివరించారు. తక్షణమే స్పందిస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండలంలో దెబ్బతిన్న బీటీ రోడ్ల మరమ్మతులకు తక్షణమే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా గుండాల నుంచి వయా తుర్కల షాపురం మిదిగా దేవరుప్పుల క్రాస్ రోడ్డు వరకు వెళ్లే బిటి రోడ్డును పక్క రోడ్డుగా మార్చేందుకు పంచాయతీరాజ్ శాఖ నుంచి ఆర్ అండ్ బి శాఖ లోకి విలీనం చేసుకొని అందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు .గుండాల నుంచి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్ వరకు వెళ్లే రోడ్డు ,అనంతారం నుంచి వయా వెల్మజాల మీదుగా సీతారాంపురం క్రాస్ రోడ్డు వరకు, అనంతారం నుంచి ఆలేరు వెళ్లే దారి మధ్యలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డు నిర్మాణ పనులకు తక్షణమే మరమ్మతుల పనులు చేపట్టేలా నిధులు మంజూరు చేయడంతో పాటు అందుకు అవసరమైన ఉత్తర్వులను ఈరోజు సాయంత్రం లోగా జారీ చేయిస్తానని మంత్రి గుండాల మండలం ప్రజలకు హామీల వర్షం కురిపించారు. మోత్కూరు గుండాల గ్రామాల మధ్య ,గుండాల నూనెగూడెం గ్రామాల మధ్య గల బిక్కెర వాగుల పై సరైన వంతెనలు లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను స్వయంగా చూసిన మంత్రి తక్షణమే ఆ బ్రిడ్జి నిర్మాణాలకు కావలసిన నిధులను మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయాలని ఈ ఎన్ సి అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట ప్రభుత్వ విప్ ,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆండెంసంజీవరెడ్డి ,మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, నాయకులు ద్యాపకృష్ణారెడ్డి, నూనె ముంతల వెంకటేశ్వర్లు, కుమ్మరికుంట్ల రాజారత్నం, యాస లక్ష్మారెడ్డి, ఏలూరు రామ్ రెడ్డి ,లింగాల బిక్షం, కోల్కొండ యాదగిరి, కే నరేందర్ గుప్తా, పచ్చిమట్ల మదార్ గౌడ్, ఫైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు ,అనంతరెడ్డి, పొన్నగాని నారాయణ ,అన్నెపర్తి నరసింహ, దార సైదులు, మంద రాములు, కెమిడి రవికుమార్,అన్నెపర్తి యాదగిరి తదితరులున్నారు.



# రైతుల ఖాతాల్లో రూ. 130 కోట్ల నిధులను జమ చేశాం

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భూదాన్ పోచంపల్లి ,నవంబర్ 18 ప్రభాతవార్త :*

కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్ముకున్న రైతుల ఖాతాల్లో రూ.130 కోట్లను జమ చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను కలెక్టర్ పరిశీలించారు.సోమవారం పోచంపల్లిలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధ్యాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.130 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు . రైతుల వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని, మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, రైతులకు ట్రక్ తొందరగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వ మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం మి ల్లులకు తరలించిన 48 గంటల్లో రైతులకు డబ్బులు వేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ట్యాబ్ ఎంట్రీ పేమెంట్ గ్యాప్ లేకుండా ఉన్నత స్థాయి అధికారులతో క్షేత్రస్థాయిలో టెలికాన్ఫరెన్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుంద ని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని పది రోజుల్లో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పారు. తాటిపత్రి ట్రాన్స్పోర్ట్ కొరత లేదని తెలిపారు. జిల్లాలో 60 శాతం కుటుంబ సర్వే జరిగిందనీ, ఇంటింటి సర్వే శరవేగంగా జరుగుతుందనీ అన్నారు. కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలని రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, పాస్ బుక్ లను దగ్గర ఉంచుకొని సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో పారామెడికల్ కాలేజీలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని, నర్సింగ్ ఎక్స్ రే కోర్సులు మంచి డిమాండ్ గా ఉన్నాయని ఆసక్తి గలవారు కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని , వివరాలకు వెబ్సైట్లో సంప్రదించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మహేందర్ రెడ్డి , ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, ఎంపీ ఓ మజీద్ , ఎంఆర్ఐ గుత్త వెంకట్ రెడ్డి , పిఏసిఎస్ సీఈవో బాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్‌షాపుల డీలర్లకు దరఖాస్తు గడువు పొడగింపు

## -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ సబ్ డివిజన్‌లోని ఖాళీగా ఉన్న 30 రేషన్ షాపుల కొరకు దరఖాస్తు గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ తెలిపారు. సోమవారం స్థానికంగా అయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లోఖాళీ అయిన 30 రేషన్‌షాపుల భర్తీ కోసం ముందుగా ఈనెల 4 నుండి 18 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించినప్పటికీ సమగ్ర కుటుంబ సర్వే, వరికోతలు సాగుతున్న నేపథ్యంలో దరఖాస్తు చేసుకోవాల్సి న అభ్యర్థులకు వెసులుబాటు కల్పిస్తూ ఈనెల 25 వరకు దరఖాస్తు గడువుపెంచినట్లు తెలిపారు. అసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్3 పరీక్షలు

## అధికారులు సిబ్బందికి అభినందనలు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార .

*సూర్యాపేట నవంబర్ 18:*

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.



కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 16,543 మంది అభ్యర్థులకు గాను, 9,232 మంది హాజరు కాగా, 7,311 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. సగటున 55.8 శాతం హాజరు నమోదయ్యిందని అన్నారు. పరీక్షలకు విధులు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి, పోలీసు అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హన్మంతరావు

*చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవార్త*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హన్మంతరావు అన్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనికీ చేశారు. ఈ సందర ్భంగా ఆయన



మాట్లాడుతూ రైతులు పండించిన పంట చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎవ్వరు అధైర్య పడవద్దని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సైతం రైతులకు కనీస సదుపాయాలను కల్పించాలని, వచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చేస్తూ లోడింగ్‌ను సైతం చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు వరి ధాన్యం రాసుల నుంచి ధాన్యంను సేకరించి కలెక్టర్ స్వయంగా తేమశాతాన్ని పరిశలించారు. సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. కాంటాలు చేసిన వెంటనే రైతుల డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి సకాలంలో వారి ఖాతాల్లో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ హరిక్రిష్ణ, ఆర్ఐ సుధాకర్‌రావు, మండల వ్యవసాయశాఖ అధికారి ముత్యాల నాగరాజు, ఎఇఓ వెన్నెల, కేంద్రం నిర్వాహకులు తదితరులున్నారు.

# మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

## -పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్ నారాయణ్అమిత్

*మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నేతృత్వంలో సోమవారం జరిగిన గ్రూఫ్-3 పరీక్ష పేపర్-3 ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9:30గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగిన పేపర్-3 ముగియడంతో అభ్యర్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మిర్యాలగూడ పట్టణ, మండలంలో 28 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయగా అయా కేంద్రాల్లో మొత్తం 7798మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 2900 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 37శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 63శాతం అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మిర్యాలగూడ పట్టణంలోని అయా కేంద్రాలతో పాటు కాకతీయహైస్కూల్, మండలంలోని తెలంగాణ మోడల్‌స్కూల్‌ను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ తనిఖీ చేశారు.అయన వెంట తహశీల్ధార్ హరిబాబులున్నారు.